# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 93 | హైదరాబాద్ | గురువారం 25-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌ను వదిలి వెళ్లాలి!: రామచందర్ రావు




## మహాద్భుతంగా సాగుతున్న మత్తు రాజకీయాలు..

12లో

- పూర్తిగా నిబంధనలకు తిలోదకాలు...
- తెలంగాణలో విచ్చలవిడిగా మద్యం మాఫియా
- చట్టాలకూ, కోర్టులకూ అతీతంగా సాగుతున్న మద్యం వ్యాపారం..
- మద్యం ప్రియులను నిలువునా ముంచుతున్న దుర్మార్గం..
- ప్రభుత్వానికి ఆదాయం అంటూ సామాన్యులకు శఠగోపం..
- సంక్షేమపథకాలు అమలుచేయాలంటే మద్యమే మార్గమా..?
- దొడ్డిదారిన రాజకీయ నాయకుల జేబులకు చేరుతున్న ప్రజాధనం మాటేమిటి..?
- మద్యం ఏరులా పాడుతుంటే సామాన్యుడు ఎలా బ్రతకాలి..?
- ఆరోగ్యాలు చెడగొట్టుకుంటే అదికూడా మీ కార్పొరేట్లకు ఆదాయమే..
- ఎటు చూసినా ఓటేసిన అమాయకుడే సర్వనాశనం అవుతున్నాడు..
- మద్యం మహమ్మారిపై యుద్ధం చేసేందుకు సిద్ధం అయ్యింది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

## నేటి భారతం

- ఇంట్లో వాళ్ళు కష్టపడి సంపాదిస్తున్నారు..
  మనం హ్యాపీగా తిని కూర్చుందాం..
- దేశం కోసం బోర్డర్ లో ఎవరో పోరాడుతున్నాడు..
  మనం తిని, తాగి తొంగుందాం..
  మనకేం అవసరం అనుకునే
  అసమర్థులున్నంతకాలం దేశం బాగుపడదు..
- అందుకే విలువలు పెంచుకోవాలి, పంచుకోవాలి..
- డబ్బులు ఏముంది బాస్ గాడిద కూడా సంపాదిస్తుంది..
  విలువలను సంపాదించి చూడు ఒక్కసారి..
- డబ్బును సంపాదించినంత తేలిక కాదు..
  విలువలను సంపాదించడం..
- ఈ నా మాటలు కోపం తెప్పించవచ్చు..
  ఒక్కసారి ప్రయత్నించి చూడండి..
- విలువలను సంపాదించడం అలవాటు చేసుకుంటే..
  ఈ లోకమే నీకు దాసోహం అవుతుంది.. నిజం..


- బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్


## దిగ్గజ అంపైర్ డికీ బర్డ్ కన్నుమూత

11లో

### ప్రధాని మోదీకి ఖలిస్థానీ

## ఉగ్రవాది బెదిరింపు..

*రంగంలోకి దిగిన ఎన్ఐఏ*

- జెండా ఎగరేయకుండా మోదీని అడ్డుకుంటే రూ.11 కోట్ల రివార్డు ఇస్తామని ప్రకటన
- పన్నూన్, అతని సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్‌పై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ
- పాకిస్థాన్‌లోని లాహోర్ నుంచి భారత సార్వభౌమత్వానికి సవాల్



11లో

### తెలంగాణలో

## 30 వరకు వర్షాలు

*పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు*

- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం



11లో



11లో

## ఏపీకి ఉపరాష్ట్రపతి..


*ఘన స్వాగతం పలికిన సీఎం, గవర్నర్*

- రెండు రోజుల పర్యటన కోసం విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి
- గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- స్వాగతం పలికిన వారిలో మంత్రి నారా లోకేశ్
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాధాకృష్ణన్

### టీజీఎస్ఆర్టీసీలో

## ఏఐ సేవలు

- ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల షెడ్యూల్
- సంస్థ కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం




11లో



11లో

### భగ్గుమన్న లద్దాఖ్..


## రాష్ట్రహోదా కోసం ఆందోళనలు

- లెహ్ పట్టణంలో పోలీసుల కాల్పుల్లో నలుగురు పౌరుల మృతి
- నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర ఘర్షణలు
- బీజేపీ కార్యాలయం, పలు వాహనాలపై ఆందోళనకారుల దాడి
- అక్టోబర్ 6న కేంద్రంతో చర్చలు జరగనుండగా హింసాత్మక ఘటనలు

### జలదిగ్బంధంలోనే

## ఏడుపాయల వనదుర్గ ఆలయం

- భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి పోటెత్తిన వరద
- వనదుర్గ ఆనకట్ట నుంచి 59,805 క్యూసెక్కుల వరద ఉద్ధృతి
- రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు



11లో

# సంపాదకీయ

## క్రికెట్ మైదానం నుంచి ఉగ్రవాద శిబిరాల వరకు

భారత్-పాకిస్తాన్.. రెండూ దాయాది దేశాలే.. ఒకే తాను ముక్కలే.. కానీ ఏడు దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వైరం ఏటా పెరుగుతోంది. ఈ ఏడాది పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ వైరం మరింత పెరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్.. భారత్ తలుచుకుంటే చరిత్ర పటంలో మిగలదు. కానీ, అక్కడి పాలకులు, ఉగ్రవాదులు పాకిస్తానీలకు అణువణువునా విద్వేషం పెంచి పోషిస్తున్నారు. భారత వ్యతిరేకులుగా మారుస్తున్నారు. ఇందుకు తాజా నిదర్శనం ఆసియా కప్ 2025 సూపర్ 4లలో భాగంగా సెప్టెంబర్ 21న జరిగిన భారత్?పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ మ్యాచ్. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సహీబ్‌జాదా ఫర్హాన్ తన 50 పరుగుల సందర్భంగా బ్యాట్‌ను తుపాకీలా పట్టుకుని కాల్చినట్లు అభినయించడం, హారిస్ రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించడం వంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈ చర్యలు 'జెంటిల్‌మెన్స్ గేమ్' నుంచి యుద్ధ వాతావరణంగా మార్చాయి. మ్యాచ్ తర్వాత భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ కెప్టెన్‌తో షేక్ హ్యాండ్‌లు చేయకపోవడం, సిరీస్ గెలిస్తే పాకిస్తాన్ వ్యక్తి చేత అవార్డు స్వీకరించకపోవాలని నిర్ణయం తీసుకోవడం ఈ విద్వేషాన్ని మరింత ఊపందుకునేలా చేసింది. పాకిస్తాన్ క్రికెటర్లు మ్యాచ్‌లో చూపిన అభినయాలు క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తూ, దేశంలోని ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఫర్హాన్ తన బ్యాట్‌ను ఏకే?47 తుపాకీలా పట్టుకుని భారత జట్టు దిగ్బంధనం వైపు 'కాల్చినట్లు' చేయడం, రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించి '6?0' అని చూపించడం (ఆపరేషన్ సిందూర్‌లో పాక్ 6 భారత విమానాలను కిందపడేశామనే తప్పుడు ప్రచారానికి సూచన) వంటివి సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ చర్యలు పాకిస్తాన్ సమాజంలోని 'ముజాహిద్ మెంటాలిటీ'ని మైదానంలోకి తీసుకువచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇది క్రికెట్‌ను రాజకీయ ఆయుధంగా మార్చి, భారత్‌పై విద్వేషాన్ని ప్రదర్శించడానికి ఉదాహరణగా మారింది. ఫలితంగా, భారత జట్టు పాక్ ఆటగాళ్లతో దూరం పాటించడం మొదలుపెట్టింది, ఇది క్రీడా భావనలకు విరుద్ధమని అంతర్జాతీయ క్రికెట్ సంఘాలు చర్చిస్తున్నాయి. మే 7 భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మరియు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను చంపింది. ఈ దాడుల్లో జైష్?ఏ?మహ్మద్ (జెఎమ్) ప్రధాన కార్యాలయం బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుభానల్లా, లష్కర్?ఏ?తొయిబా (ఎల్‌ఎటి) మురీద్కేలోని మర్కజ్ తైబా వంటి కీలక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో జెఎమ్ ప్రధాని మసూద్ అజర్ కుటుంబ సభ్యులు 10 మంది మరణించారు, అతని సోదరుడు యూసుఫ్ అజర్ (1999 కాందహార్ విమాన హైజాక్ చేసినవాడు) సహా. మసూద్ అజర్ 1999లో భారత విమానాన్ని హైజాక్ చేసి విడుదలైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడు, జెఎమ్‌ను స్థాపించి పార్లమెంట్, పుల్వామా దాడులకు కారణమయ్యాడు. ఈ దాడులు పాహల్గామ్ టెర్రర్ అటాక్ (ఏప్రిల్ 22, 2025లో 26 మంది మరణాలు)కు ప్రతీకారంగా జరిగాయి. ఈ సంఘటనలు పాక్ ఉగ్రవాద యంత్రాంగానికి తీవ్ర దెబ్బ తీసుకొచ్చాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్?ప్రాయోజిత ఉగ్రవాద సంస్థలు పీవోకే, పంజాబ్ నుంచి కైబర్ పక్తూంఖ్వా (కేపీకే)కు తమ స్థావరాలను తరలిస్తున్నాయి. జెఎమ్, ఎల్‌ఎటి, హిజ్బుల్ ముజాహిదీన్ (ఎచ్‌ఎమ్) వంటి సంస్థలు కేపీకేలోని మాన్సెహ్రా, గర్హీ హబీబుల్లా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాలు నిర్మిస్తున్నాయి. ఈ తరలింపు భారత దాడుల నుంచి రక్షణ కోసం, అఫ్ఘనిస్తాన్ సరిహద్దు సమీపంలోని కఠిన భూభాగాన్ని ఉపయోగించడానికి జరుగుతోంది. సెప్టెంబర్ 14న మాన్సెహ్రాలో జెఎమ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగడం ఈ మార్పును స్పష్టం చేసింది. పాక్ ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతు ఇస్తూ, ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశాలు అందిస్తోంది. ఇది భారత్‌పై తదుపరి దాడులకు తయారి చేస్తున్నట్లు తెలుస్తోంది. ధ్వంసమైన ఉగ్రస్థావరాల పునర్నిర్మాణంపై పాకిస్తాన్ ఉగ్రవాద యంత్రాంగం పట్టుదలను చూపిస్తోంది. బహావల్‌పూర్‌లోని సుభానల్లా కాంప్ కాంప్లెక్స్ (సరిహద్దు నుంచి 200 కి.మీ. దూరం), మురీద్కేలోని ఎల్‌ఎటి కేంద్ర కార్యాలయాలు పాక్ ప్రభుత్వ సహాయంతో పునర్నిర్మిస్తున్నాయి. మురీద్కేలో ఆగస్టు 18 నుంచి డిమాలిషన్ పూర్తి చేసి, సెప్టెంబర్ 7 నాటికి పునర్నిర్మాణం ప్రారంభమైంది, 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయికి చేర్చాలని లక్ష్యం. పాక్ ప్రభుత్వం 4 కోట్లు మద్దతు ఇచ్చింది, 'ఫ్లడ్ రిలీఫ్' పేరిట డబ్బులు సేకరిస్తూ ఈ పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ చర్యలు ఉగ్రవాదాన్ని పునరుజ్జీవనం చేస్తూ, భారత్‌పై కొత్త ముప్పును సృష్టిస్తున్నాయి. ఆసియా కప్ మ్యాచ్‌లో పాక్ క్రికెటర్ల ప్రవర్తన, ఉగ్రస్థావరాల తరలింపు, పునర్నిర్మాణం భారత్?పాకిస్తాన్ మధ్య విద్వేషం ద్వంద్వాన్ని స్పష్టం చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో 'తుపాకీ, విమాన ధ్వంసం' అభినయాలు ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత కేపీకేలో కొత్త శిబిరాలు భవిష్యత్ దాడులకు సిద్ధం కావడాన్ని సూచిస్తున్నాయి. భారత్ ఈ ముప్పును ఎదుర్కోవడానికి డిప్లొమసీ, సైనిక చర్యలు మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## హెచ్1బీ వీసా రుసుం వరం

- మద్రాస్ ఐఐటీ డైరెక్టర్ సంచలన వ్యాఖ్య
- దేశీ పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- ట్రంప్‌కు కృతజ్ఞతలు: ప్రొఫెసర్ కామకోటి

హైదరాబాద్: (భారత శక్తి) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్1బీ వీసా రుసుము పెంపు భారత్‌కు ఒక రకంగా వరం లాంటిదని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి అభిప్రాయపడ్డారు. ఇది దేశంలోని ప్రతిభావంతులైన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు విదేశాలకు వెళ్లకుండా నిరోధించి దేశీయ పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. 'ఇది మనకు ఒక వరంలాంటిది. దీనికి మనం డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు చెప్పాల'ని ఆయన వ్యాఖ్యానించారు. ఈ చర్య వల్ల విదేశాలకు వెళ్లాలనే ఆశతో ఉన్న విద్యార్థులు ఇప్పుడు దేశంలోనే ఉండి తమ దేశ అభివృద్ధికి తోడ్పడతారని కామకోటి అన్నారు. గత ఐదేళ్లుగా ఐఐటీ మద్రాస్ నుంచి కేవలం ఐదు శాతం మంది మాత్రమే విదేశాలకు వెళ్లారని, అమెరికా వెళ్లాలనే మోజు తగ్గిపోయిందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్యే

శ్రీకాకుళం సెప్టెంబర్ 24 (భారత శక్తి) ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. మరో 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగుతుందని అధినేతలు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అందుకు విరుద్ధంగా ఉంది. మూడు పార్టీల సమన్వయ లోపం స్పష్టమవుతోంది. ఏకంగా అసెంబ్లీ వేదికగా బిజెపి ఎమ్మెల్యే ఒకరు.. టిడిపి ఎమ్మెల్యే పై ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కుట్రలు చేస్తున్నారని.. వైసీపీ నేతలతో చేతులు కలిపారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. కూటమి పార్టీల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు.. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసెంబ్లీ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పొత్తులో భాగంగా ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపికి కేటాయించారు. ఆ పార్టీ అభ్యర్థిగా నడికుదుటి ఈశ్వరరావు పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో క్వారీలు అధికంగా ఉంటాయి. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున క్వారీలకు అనుమతులు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా అప్పట్లో అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆ మరుసటి రోజే ఓ క్వారీ తవ్వకాలకు సంబంధించి వైసీపీ నేతకు భూగర్భ గనుల శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. సదరు నేత క్వారీలో గ్రావెల్ తవ్వకాలకు సిద్ధపడగా స్థానికులు అడ్డుకున్నారు. అదే విషయంపై ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన సైతం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. క్వారీకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని సూచించారు. అప్పటినుంచి వివాదం నడుస్తూనే ఉందిఅయితే సదరు క్వారీ యాజమాన్యం నుంచి ఎచ్చర్ల ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. ముడుపులు ఆశిస్తున్నారని.. ఇవ్వకపోవడం వల్లే ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నారు అంటూ ప్రభుత్వ వ్యతిరేక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే సదరు క్వారీ యజమాని కి అనుకూలంగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యవహరిస్తున్నారు. భూగర్భ గనుల శాఖ అధికారులపై నేరుగా ఒత్తిడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో రవికుమార్ ప్రమేయంపై విమర్శలు ఉన్నాయి. సదరు క్వారీ యజమాని వైసీపీ నేత అయినా.. రవికుమార్ మద్దతు తెలపడం పై మాత్రం కూటమి పార్టీల నేతల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అయితే ఇటీవల వరుస కథనాలు రావడంతో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. సాటి కూటమి ఎమ్మెల్యే తనపై ఇలా వ్యవహరించడం పై ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారుప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నిన్న జీరో అవర్లో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు మాట్లాడారు. తన మనసులో ఉన్న బాధను వ్యక్తపరిచారు. నేరుగా కూన రవికుమార్ పేరు చెప్పకుండా పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే అంటూ సంబోధిస్తూ.. ఆయన తనపై కుట్ర చేశారని.. లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని.. తనకు ఏ సంబంధం లేదని.. దేవుడు పై ప్రమాణం చేస్తున్నాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలా శ్రీకాకుళం జిల్లాలో కూటమి పార్టీల ఎమ్మెల్యేల మధ్య ఫైట్ తారస్థాయికి చేరడం సంచలనంగా మారింది.

# సూర్యరావు వర్సెస్ అమూల్య




రాజమండ్రి, సెప్టెంబర్ 24, (భారత శక్తి) అన్నా చెల్లెళ్ల మాటల యుద్ధం, అన్నా దమ్ముళ్ల మధ్య మాటల తూటాలు తెలుగు రాష్ట్రాల్లో ఎప్పటికీ హాట్ టాపిక్ అవుతుంటాయి. సంచలనం.. ఎందుకంటే ఏపీలో అన్నా చెల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిలా రెడ్డి రాజకీయ ప్రత్యర్థులుగా మారితే.. తెలంగాణాలో కేటీఆర్, కవిత ల మధ్య ఎటువంటి పొలిటికల్ వాతావరణం నెలకొందో చెప్పనక్కర్లేదు. ఇటువంటి పరిణామాలు కేవలం ముఖ్యమంత్రి స్థాయి కుటుంబాల్లోనే అనుకుంటే పొరపాటే... ఏపీలోని ఓ మాజీ మంత్రి ఇంట్లోనూ తండ్రి, కూతురు మధ్య ఓ చిన్నపాటి యుద్ధ వాతావరణమే నెలకొంది.. దీనికి అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గం వేదికగా మారింది.. మాజీ మంత్రి, వైసీపీ నేత గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్య కు రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడం హాట్ టాపిక్ అవుతోంది. పొలిటికల్ తెరమీద తండ్రి వర్సెస్ కూతురు కథ అందరి దృష్టిలో ఆసక్తిని నెలకొల్పింది.. రాష్ట్ర విభజన, నియోజకవర్గాల పునర్విభజనకు ముందు అల్లవరం ఎస్సీ కానిస్టెన్సీ టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి తొలిసారిగా ఎమ్మెల్యే అయిన గొల్లపల్లి సూర్యారావు 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి గెలుపొంది వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారు.. ఆతరువాత కాంగ్రెస్ పార్టీకు రాజినామా చేసి మళ్లీ టీడీపీలో చేరి 2014 ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు.. 2019లో టీడీపీ తరపున పోటీచేసి ఓటమి చెంది 2024 ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకుని రాజోలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు.. ప్రస్తుతం ఆయన రాజోలు నియోజవకవర్గ వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.. ఈ పరిస్థితుల్లో టీడీపీ అధిష్టానం గొల్లపల్లి సూర్యారావుకు షాక్ నిచ్చే ప్రకటన విడుదల చేసింది.. టీడీపీ రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలను గొల్లపల్లి కుమార్తె గొల్లపల్లి అమూల్యకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.. దీంతో రాజోలు రాజకీయం రసవత్తరంగా మారింది.. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేసిన క్రమంలో గొల్లపల్లి సూర్యారావు కుటుంబం కూడా రాజోలు నియోజకవర్గంలో ఆయనకు సహకారంగా ప్రచారం చేసింది.. ఈక్రమంలోనే గొల్లపల్లి అమూల్య రాజోలు నియోజకవర్గంలో 2014 నుంచి 2024 వరకు రాజోలు టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో పరిచయాలు పెంచుకోవడమే కాదు.. ఏకంగా గత అయిదేళ్లుగా నియోజవర్గ పరిధిలోని జగ్గన్నపేటలో నివాసం ఉంటోంది.. ఈక్రమంలోనే 2024 ఎన్నికల్లో టీడీపీ తరపున తాను బరిలో ఉన్నానంటూ టిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకోవడంతో కుటుంబంలో వివాదం మొదలయ్యింది. గొల్లపల్లి సూర్యారావు, ఆయన కుమారుడు శ్రీధర్‌లు అమూల్యను పూర్తిగా పక్కన పెట్టేసినట్లు ప్రచారం జరిగింది. ఒక దశలో రాజోలు టిక్కెట్టు అమూల్యకే ఇస్తున్నారంటూ ప్రచారం కూడా జరిగింది.. అయితే అనూహ్యంగా జనసేన తరపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో అత్యంత సన్నిహితంగా ఉండే మాజీ ఐఏఎస్ అధికారి దేవా వరప్రసాదరావు సీన్‌లోకి ఎంట్రీ ఇవ్వడంతో రాజోలు స్థానం జనసేన ఎగరేసుకుపోయింది.. ఈక్రమంలో అయోమయంలో పడిన గొల్లపల్లి సూర్యారావు వైసీపీ ఇచ్చిన ఆఫర్‌ను స్వీకరించి రాజోలు నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఆయన కుమార్తె గొల్లపల్లి అమూల్య మాత్రం టీడీపీలోనే కొనసాగుతూ చురుగ్గా వ్యవహరించింది.. దీంతో పార్టీ అధిష్టానం దృష్టిలో గుర్తింపు పొంది ఇప్పుడు నియోజకవర్గ ఇంచార్జ్ స్థాయిని అందుకున్నారు.. రాజోలు నియోజకవర్గంలో జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యే దేవవరప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తుండగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా గొల్లపల్లి సూర్యారావు ఉన్నారు. మధ్యలో వైసీపీకు పూర్తి ఆపోజిట్ పార్టీగా ఉన్న టీడీపీ నుంచి ఆయన కుమార్తె అమూల్య ఉండడం వైసీపీకు కొరకరాని కొయ్యలా మరిందంటున్నారు.. ఐవీఆర్ ఎస్ ద్వారా నియోజకవర్గంలో అభిప్రాయ సేకరణ చేపట్టిన టీడీపీ అధిష్టానంకు అమూల్య కు మద్దతు తెలుపుతూ 70 శాతంకు పైగా తమ అంగీకారం తెలిపారని తెలుస్తోంది.. పైగా పార్టీ బలోపేతంకు కృషిచేస్తూనే ప్రభుత్వం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనసేన ఎమ్మెల్యే వరప్రసాదరావుతో కలిసి పనిచేస్తానని అమూల్య ప్రకటించారు. దీంతో రాజోలు నియోజకవర్గంలో తండ్రీకూతుర్ల మధ్య మాటల యుద్ధం ఏస్థాయిలో ఉంటుందో అంటూ చర్చించుకుంటున్న పరిస్థితి

# ఏడుగురు సంతకాలు పెట్టేస్తున్నారే

విజయవాడ, సెప్టెంబర్ 24, (భారత శక్తి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నారా? అధినేతకు ఒప్పించుకోలేక సతమతమవుతున్నారా? శాసనసభకు హాజరవుతున్నారా? హాజరైతే సభలో ఎందుకు కనిపించరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ శపథం చేసిందని.. అప్పట్లో సభకు హాజరు కాలేదని.. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి శపథం చేశారని.. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వచ్చామని చెప్పి సంతకాలు పెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టడం పై చర్చ ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి మాత్రం తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభకు హాజరు కామంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలంగా ప్రతిపక్ష హోదాకు ఈ సంఖ్య సరిపోదు. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్తున్నారు. అయితే ప్రతిపక్ష హోదా అనేది తాము ఇచ్చేది కాదని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. కోర్టుకు వెళ్లి తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. ఇంకోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సభకు హాజరు కావాలని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన రాజకీయ కారణాలు చెప్పి వారికి చెక్ చెపుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏం చేయాలో వైసీపీ ఎమ్మెల్యేలకు పాలు పోవడం లేదు. అందుకే వారు అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వారంతా కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. 11 మంది ఎమ్మెల్యేలు ఏడుగురు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆపై ఆర్థికంగా అంత శ్రీమంతులు కూడా కాదు. సభలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం తమను అదుపు చేస్తున్నారన్న బాధ వారిలో ఉంది. పోనీ కూటమి పార్టీలోకి జంప్ చేస్తామంటే అటు నుంచి ఆహ్వానాలు లేవు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం వారిలో ఉంది. ఇంకోవైపు జీతభత్యాలు సైతం కోల్పోతారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటించలేక.. సభ లోపలికి వెళ్లలేక.. సంతకాలు పెట్టి వస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కూడా స్పష్టం అవుతోంది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఇవేవీ పట్టించుకోవడం లేదు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ దూరం



విజయవాడ, సెప్టెంబర్ 24, (భారత శక్తి) ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. తరువాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది. చివరిగా ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని సూత్ర ప్రాయంగా ఒక నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వెళ్లకుండా ఎన్నికల సంఘం ఈ నిర్ణయానికి రాదు. మరోవైపు మంత్రి నారా లోకేష్ సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కూటమి పార్టీల ఎమ్మెల్యేలు సొంత నియోజక వర్గాల్లో సమీక్షలు జరిపి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో వచ్చే మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవుతాయని ఒక అంచనా ఉంది. అయితే ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం ఎటువంటి కదలిక లేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశం ఏంటి అనేది తెలియడం లేదు. మొన్నటికి మొన్న పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు జరిగాయి. పులివెందులలో అయితే కనీసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాలేదు. వాస్తవం చెప్పాలంటే ఉప ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటాయి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని అప్పటి టిడిపి ఆరోపించింది. అందుకే అటు తరువాత వచ్చిన ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించింది. ముందుగా పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా గెలుచుకుంది. అదే ఊపుతో మున్సిపల్ ఎన్నికలను కొనసాగించింది. అప్పట్లో ఉన్న వాలంటరీలతో పాటు సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకుంది. వ్యవస్థలన్నీ తన చెప్పు చేతల్లో పెట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో విజయం సాధించిందని టిడిపి ఆరోపించింది. అందుకే ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు అడుగు వేస్తోంది. కానీ ఇప్పటికీ పార్టీ నాయకులు యాక్టివ్ కాలేదు. స్థానిక నేతలు పెద్దగా క్రియాశీలకంగా లేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి విముఖత చూపుతున్నారు. అనవసరంగా పోటీకి దిగి చేతులు కాల్చుకోవడం కంటే దూరంగా ఉండడమే మంచిదన్న నిర్ణయానికి వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సైతం కేంద్ర బలగాల పరిధిలో ఎన్నికలు జరగాలని ప్రకటనలు చేస్తోంది. అప్పుడే ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తారని చెబుతోంది. అయితే కేంద్ర బలగాలు లేకపోతే మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించే ఉద్దేశం కనిపిస్తోంది. అయితే ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై ఒక ప్రకటన చేసే పరిస్థితి అయితే మాత్రం కనిపిస్తోంది.

# పార్టీ మారితే కేసులు ఉండవా



ఏలూరు, సెప్టెంబర్ 24, (భారత శక్తి) రాజకీయాలు అంతే... రాజకీయాల్లో ఓపిక.. సహనం అవసరం.. అధికారం లేకపోతే పార్టీ మారితే ఎవరూ కేర్ చేయరు. పక్కన ఉండే నలుగురైదుగురు కోటరీ నాయకులు తప్ప ఎవరూ పెద్దగా కలిసేందుకు కూడా ఆసక్తి చూపరు. ప్రస్తుతం మాజీ మంత్రి ఆళ్లనాని పరిస్థితి అలాగే తయారైంది. ఆళ్ల నాని వైసీపీలో ఒక వెలుగు వెలిగారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ఏదో ఒక పదవి పొందారు. అలాగనుకుంటే వైసీపీ అధికారంలోకి రాకముందే ఆళ్లనానిని జగన్ ఎమ్మెల్సీ చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ చీఫ్ జగన్ తన కేబినెట్ లో చోటు కల్పించడమే కాకుండా మొదటి విడతలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా చేశారు. అయితే వైసీపీ అధికారం కోల్పోవడంతో ఆళ్లనాని వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు.... తొలి నుంచి ఆళ్ల నాని టీడీపీ చేరికకు ఆ పార్టీ నేతలు అంగీకరించలేదు. ఏలూరు జిల్లా టీడీపీ నేతలు ఆళ్ల నాని పార్టీలో చేరికపై తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో పలు సార్లు ఆయన చేరికకు బ్రేకులు పడినా చివరకు పార్టీ నాయకత్వం ఏలూరు జిల్లా నాయకులకు నచ్చ చెప్పి పార్టీ కండువా కప్పేసింది. సీనియర్ నేతల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకూ ఆళ్ల నాని పార్టీలో చేరడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోవడం లేకపోతున్నారు. అసలు జిల్లాలో ఆళ్లనాని అంటూ ఒక నేత ఉన్నారన్న విషయం ఇటు టీడీపీ నేతలతో పాటు ఆయన అనుచరులు కూడా మర్చిపోయారట. ఏలూరు జిల్లాను ఒకప్పుడు వైసీపీ హయాంలో శాసించిన నాని ఇప్పుడు వేళ్లు విరుచుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. పార్టీలో చేరి ఎనిమిది నెలలు కావస్తున్నా బయటకు రావడం లేదు. చివరకు పార్టీ కార్యక్రమాలకు కూడా ఆళ్లనానికి పిలుపులు లేవు. అసలు ఆళ్లనానిని తమ నాయకుడిగా టీడీపీ నేతలు గుర్తించడం లేదు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమపై పెట్టిన అక్రమ కేసులకు ఆళ్ల నాని ప్రధాన కారణమని భావించడం వల్లనే అంతటి వ్యతిరేకతను టీడీపీ క్యాడర్, లీడర్ల నుంచి ఆళ్ల నాని ఎదుర్కొంటున్నారు. అలాగని నిన్న గాక మొన్న పార్టీలో చేరి స్థానిక నాయకత్వం తీరుపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆళ్ల నాని అనవసరంగా పార్టీ మారానా? అన్న బాధలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఆళ్ల నానికి టీడీపీ టిక్కెట్ దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. దీంతో ఆళ్లనాని మరొకసారి జగన్ కు దగ్గరయ్యే ప్రయత్నాలు కూడా చేస్తున్నారంటున్నారు.

# ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు



చెన్నై, సెప్టెంబర్ 24, (   (భారత శక్తి)

గతంలో అనేక స్లాబులున్న జిఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

27భక్తులు ఈ సూచనలు పాటించాలి

తిరుపతి జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు

తిరుపతి

దసరా సెలవులు, లో తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం వుండడంతో జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు సూచనలు చేసారు.

శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అలిపిరి నుండి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశారు. చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలు చేస్తున్నారు. భక్తులు తక్కువ లగేజీతో రావాలి, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని అయన అన్నారు.

వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదు. వాహనాలను కేవలం నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ, టీటీడీ బస్సులను వినియోగించాలి. మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని వస్తే కఠిన చర్యలు తప్పవు. ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ కఠినంగా నిషేధం. గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను ఆరాధించాలని అన్నారు.

సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు, అసభ్య వ్యాఖ్యలు చేయకుండా బాధ్యతతో వాడుకోవాలి. "ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్కు కాల్ చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ను సంప్రదించండి. మీ సహకారంతోనే శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించగలుగుతామని ఎస్పీ విజ్ఞప్తి చేశారు....

==========================

## వర్గల్ జ్ఞాన సరస్వతి దేవాలయంలో కవిత ప్రత్యేక పూజలు

సిద్దిపేట తి,సెప్టెంబర్ 24, (భారత శక్తి)

వర్గల్ లోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో అమ్మవారిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులు, ఆలయ ప్రతినిధులు ?కవితకు ఘన స్వాగతం పలికారు.

కవిత మాట్లాడుతూ వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయానికి నవరాత్రి ఉత్సవాల సమయంలో రావడం నా అదృష్టం. అమ్మవారు ఇక్కడ కొలువై ఉండటం మన అదృష్టం. ?అమ్మవారి దయతో అందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలి. ?అమ్మవారి దయతో రాష్ట్రంలోని అమ్మాయిలందరి చదువుల్లో రాణించాలని కోరుకుంటున్నానని అన్నారు.

======================

## మానవత్వం చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ కు 'బాధ్యత' అభినందన కడియం

సిద్దిపేట తి,సెప్టెంబర్ 24, (భారత శక్తి)

చిన్నారులకు చెప్పులు కొనిపెట్టి మానవత్వం చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెలిశెట్టి వెంకటరత్నంకి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు అభినందన సత్కారం చేశారు. ఇటీవల విజయవాడ పోరంకి సమీపంలో నడిరోడ్డు మీద కాళ్లకు చెప్పుల్లేకుండా వెళుతున్న పిల్లలను చూసి చెల్లించిపోయి వాళ్లకి వెంటనే చెప్పులు కొనిపెట్టి తన ఉదారతను చాటుకున్నారు. ఆయన చేసిన సేవ రాష్ట్రమంతటా వైరల్ అయింది. బాబు నేతృత్వంలో బాధ్యతా సభ్యులు బుధవారం విజయవాడ కామయ్యతోపు జంక్షన్లో ట్రాఫిక్ నిర్వహణా విధుల్లో ఉన్న ఆయన్ని కలిసి అభినందించారు. పూల మొక్కలు, మెమెంటో బహుకరించి, ఆయన సేవలు ప్రశంసిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా గిరజాల మాట్లాడుతూ ఇటువంటి నిజమైన సేవా తత్పరులను అభినందించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వీరి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బాధ్యత సేవా సంస్థ సేవలు చేయడమే కాకుండా, ఇటువంటి వారిని గుర్తించి వారిని సముచిత రీతిలో గౌరవించడం కూడా చేస్తోందన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు,బాధ్యత సభ్యులు మహమ్మద్ సర్కార్ భాషా, పున్నమ రాజు వీర్రాజు, కొక్కిరాల వెంకటేశ్వరరావు, రాగోలు మహేష్ తదితరులు సత్కార కార్యక్రమంలో ఉన్నారు.

# ఆదినారాయణ వర్సెస్ సీఎం రమేష్





కడప,సెప్టెంబర్ 24, (భారత శక్తి)

ఏపీలోకూటమిలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. ముఖ్యంగా రాయలసీమలో పరిస్థితి అదుపు తప్పుతోంది. కడప జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే వర్సెస్ బిజెపి ఎంపీ అన్నట్టు పరిస్థితి మారింది. ఏకంగా ఎంపీ కి చెందిన కంపెనీపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గత కొద్ది రోజులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇద్దరూ ఒకే పార్టీలో ఉన్నా సఖ్యతగా ఉండడం లేదు. ముఖ్యంగా జమ్మలమడుగు నియోజక వర్గంలో సీఎం రమేష్ పెత్తనం ఏంటి అని ఆదినారాయణ రెడ్డి వర్గం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే ఇప్పుడు దాడులకు దిగినట్లు తెలుస్తోంది. అయితే గతంలోనే ఆదినారాయణ రెడ్డి పై బిజెపి హై కమాండ్ కు సీఎం రమేష్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పుడు ఏకంగా దాడికి దిగడంతో సీఎం రమేష్ సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరిదీ ఒకటే నియోజకవర్గం.. జమ్మలమడుగు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచారు ఆదినారాయణ రెడ్డి. అదే సమయంలో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు సీఎం రమేష్. స్వతహాగా పారిశ్రామికవేత్త. ఆపై సొంత నియోజకవర్గం జమ్మలమడుగులో అదానీ గ్రూపు ఆధ్వర్యంలో ఓ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి.. సబ్ కాంట్రాక్ట్ పొందారు సీఎం రమేష్. ఆయన నేతృత్వంలోని రిత్విక్ కన్స్ట్రక్షన్ సంస్థ 77 కోట్ల రూపాయల టెండర్ దక్కించుకుంది. ఇది ఎంత మాత్రం ఆదినారాయణ రెడ్డి వర్గానికి రుచించలేదు. తాను శాసనసభ్యుడిగా ఉండగా.. ఎంపీ ఎలా దక్కించుకుంటారు అన్నది ఆదినారాయణ రెడ్డి నుంచి వస్తున్న అభ్యంతరమట. అయితే ఇది చినికి చినికి గాలి వానలా మారి ఏకంగా రిత్విక్ కంపెనీ పై దాడి చేసే పరిస్థితి వచ్చింది. ఈ హఠాత్పరిణామంతో రిత్విక్ కంపెనీ ప్రతినిధులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అదే సమయంలో పోలీసులు సైతం చేతులెత్తేశారు. దీనిపై బీజేపీ హై కమాండ్కు మరోసారి ఫిర్యాదు చేసేందుకు సీఎం రమేష్ సిద్ధపడుతున్నారు.

ఆదినారాయణ రెడ్డి తో పాటు సీఎం రమేష్ దిజమ్మలమడుగు నియోజకవర్గమే. తెలుగుదేశం పార్టీలో బలమైన నేతగా ఎదిగారు సీఎం రమేష్. అప్పట్లో టిడిపి ద్వారా రాజ్యసభకు వెళ్లారు. అదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ఆదినారాయణ రెడ్డి. అప్పటినుంచి వారిద్దరి మధ్య వైరం నడుస్తోంది. 2014 తర్వాత ఆదినారాయణ రెడ్డి టిడిపిలో చేరారు. అప్పుడు కూడా వారి మధ్య సఖ్యత లేదు. అయితే 2019 ఎన్నికల తరువాత ఆ ఇద్దరు నేతలు బిజెపిలో చేరారు. అయితే సీఎం రమేష్ ఉత్తరాంధ్ర నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. కానీ తనకున్న పలుకుబడి, పరపతితో నిర్మాణరంగంలో కాంట్రాక్టులు దక్కించుకుం 0టున్నారు. ఈ క్రమంలోనే జమ్మలమడుగులో పర్యాటక శాఖకు సంబంధించి ఓ నిర్మాణ టెండర్లు దక్కించుకున్నారు. అది ఎంత మాత్రం ఆదినారాయణ రెడ్డి వర్గానికి మింగుడు పడడం లేదు. అందుకే తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ ఇద్దరి పుణ్యమా అని కూటమి పార్టీల్లో ఐక్యత లోపిస్తోంది. అయితే గతంలో ఆదినారాయణ రెడ్డి ఇదే మాదిరిగా జెసి ప్రభాకర్ రెడ్డి తో పంచాయితీ పెట్టుకున్నారు. చివరకు అది సీఎంవో కార్యాలయం వరకు వెళ్ళింది. కానీ సీఎం రమేష్ తో తలెత్తిన వివాదం మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. చూడాలి బిజెపి హై కమాండ్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో..?

# వైసీపీలో నెంబర్ 2 రచ్చ



తిరుపతి,సెప్టెంబర్ 24, (భారత శక్తి)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్ తరువాత ఎవరు? అధినేత తరువాత స్థానం ఎవరిది? జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచేది ఎవరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైసిపి ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఒక వలయం పనిచేసింది. విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. ఇలా ఒక రక్షణ వలయం ఉండేది. కానీ ఇప్పుడు కొందరు నేతలు పార్టీకి దూరమయ్యారు. మరికొందరు కేసుల్లో చిక్కుకొని జైలు పాలు అయ్యారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి ఒంటరి అయ్యారు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారు ఉన్నా.. జగన్మోహన్ రెడ్డి సొంత మనుషులకు నియమించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మారిన రాజకీయ పరిస్థితులు, ముసురుకొస్తున్న కేసులు దృష్ట్యా జగన్మోహన్ రెడ్డి ముందు ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తన భార్య భారతి రెడ్డిని రాజకీయాల్లోకి తేవాలని.. పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో కుటుంబ సభ్యులు ఎవరు రాజకీయాల్లోకి రాలేదు. ముఖ్యంగా కుటుంబంలో మహిళలు రాజకీయాలకు దూరంగా ఉండేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడేందుకు ముందుకు వచ్చారు తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల. కొడుకు కోసం పులివెందులలో పోటీ చేశారు విజయమ్మ. కాంగ్రెస్ అధినాయకత్వంతో విభేదించి మరి రంగంలోకి దిగారు. చెల్లెలు షర్మిల అయితే ఊరు వాడ ప్రచారం చేశారు. అన్న జగన్మోహన్ రెడ్డి కోసం ఏకంగా పాదయాత్ర చేశారు. తన అన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు పరితపించారు. కానీ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డికి తల్లి, చెల్లి ఇద్దరూ దూరమయ్యారు. జగన్మోహన్ రెడ్డితో సుదీర్ఘకాలం ప్రయాణం చేశారు విజయసాయిరెడ్డి. రాజకీయాల్లోకి రాకమునుపే జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగించేవారు. ఈ క్రమంలోనే జగన్ అవినీతి కేసుల్లో విజయసాయిరెడ్డి కూడా 16 నెలలు పాటు జైల్లో ఉండి పోయారు. వైసిపి ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర కీలకం. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అన్ని విధాల కృషి చేశారు విజయసాయిరెడ్డి. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచే క్రమంలో విజయసాయిరెడ్డి చేసే కృషి అంతా అంతా కాదు. అటువంటి విజయసాయిరెడ్డి ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్పారు. మరోవైపు బాబాయ్ వైవి సుబ్బారెడ్డి యాక్టివ్ గా లేరు. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం అరెస్ట్ అవుతారని ప్రచారం నడుస్తోంది. ఇటువంటి సంక్లిష్ట సమయం కొనసాగుతున్న నేపథ్యంలో.. తనకు అండదండగా నిలిచేందుకు తన భార్య భారతి రెడ్డిని జగన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే భారతి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో తరచూ ఫోన్లో మాట్లాడుతూ పార్టీ స్థితిగతులను తెలుసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## పత్తి కొనుగోలుకు సీసీఐ యాప్

అదిలాబాద్, సెప్టెంబర్ 24, (భారత శక్తి)

రైతులు పత్తి అమ్ముకోవాలంటే మధ్యవర్తుల దోపిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త యాప్ విధానం తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' యాప్ను అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ రైతులు పంట అమ్ముకునేదుకు తమ వివరాలు, పంట సాగుకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి. ఇలా చేయడం ద్వారా సెంటర్ల వద్ద రైతుల రద్దీని కంట్రోల్ చేయడమే కాకుండా.. అక్రమాలను అడ్డుకోవచ్చని సీసీఐ అనుకుంటోంది. కపాస్ కిసాన్ యాప్ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మె?బైల్ నంబర్, అడ్రస్తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం ఏ మార్కెట్లో పత్తి అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలి. అంతేకాదు భూమి సొంతమా, కౌలుదారా చెప్పాలి. పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కౌలత రకం, రైతుకు ఉన్న మె?త్తం భూమి, పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం లాంటి వివరాలు ఇవ్వాలి. రైతు ఆధార్ కార్డు, పాస్బుక్, రైతు ఫొటోను యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటన్నింటితో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేయాలి. మార్కెట్, తేదీ, టైమ్లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్లను అనుమతి ఇస్తారు.

# జనవరి నుంచి 40 వేలు పెరిగిన బంగారం



ముంబై, సెప్టెంబర్ 24 (భారత శక్తి)

బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. అమెరికా హెచ్-1బీ వీసా రుసుము పెంపుదల ప్రభావం కూడా దీనిపై కనిపిస్తోంది. రూపాయి విలువ మరింత దిగజారడంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర రూ. 2,700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి గత మార్కెట్ సెషన్లో పది గ్రాములకు రూ. 1,16,200 వద్ద ముగిసింది. అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్లనే బంగారం ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత క్యాలెండర్ ఏడాదిలో బంగారం ధర 10 గ్రాములకు రూ. 39,950 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 బంగారం ధర రూ. 78,950 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. వెండి ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. కిలో వెండి రూ. 3,220 పెరిగి రూ. 1,39,600కు చేరి, సరికొత్త గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. ఈ క్యాలెండర్ ఏడాదిలో వెండి ధర ఏకంగా రూ.49,900 పెరిగింది. డిసెంబర్ 31న వెండి ధర రూ. 89,700గా ఉంది. మరోవైపు, డాలర్ మారకంతో రూపాయి మంగళవారం 47 పైసలు క్షీణించి 88.75కు పడిపోయింది. పసిడి పరుగులు ఒక్క రోజులోనే రూ. 2 వేలు పెరగడం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. దీపావళి నాటికి బంగారం ధరలు భారీగా పెరుగుతాయని అంతా అనుకుంటే, దానికి ముందే ధరలు ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి పెరిగిన ధరలు ఇబ్బందికరంగా ఉన్నాయనే చెప్పాలి.

==============

## మహిళలకు మోడీ మరో గిఫ్ట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24, (భారత శక్తి)

దేవి నవరాత్రి పండుగ సందర్భంగా కేంద్రం మహిళలకు ఒక ముఖ్యమైన బహుమతిని ప్రకటించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 25 లక్షల అదనపు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఆమోదించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 105.8 మిలియన్లకు చేరుకుంటుందని పెట్రోలియం ? సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ పథకం కింద 2.5 మిలియన్ల డిపాజిట్ రహిత కనెక్షన్ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.676 కోట్ల ఖర్చును ఆమోదించింది. ఇందులో కనెక్షన్కు రూ.2,050 చొప్పున రూ.512.5 కోట్లు అలాగే సబ్సిడీ కోసం రూ.160 కోట్లు కేటాయించారు. ఒక 14.2 కిలోల గ్యాస్ సిలిండర్కు రూ.300 సబ్సిడీ, సంవత్సరానికి గరిష్టంగా తొమ్మిది సిలిండర్ల వరకు వర్తిస్తుంది. ఈ పథకం కింద ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్, ప్రెజర్ రెగ్యులేటర్, సేఫ్టీ గొట్టం, కన్స్యూమర్ కార్డ్, ఇన్స్టాలేషన్ ఛార్జీల ఖర్చును భరిస్తాయి. మొదటి రీఫిల్ ? స్టవ్ కూడా ఉచితంగా అందిస్తారు. అర్హత ఉన్న మహిళలు ఒక సరళమైన కేవైసీ ఫామ్.. డిప్రివేషన్ డిక్లరేషన్ ను ఆన్లైన్లో లేదా సమీపంలోని ఏదైనా ప్రభుత్వరంగ ఒఖఉ ఏజెన్సీలో అందజేయాలి. అప్లికేషన్ ధృవీకరణ తర్వాత కనెక్షన్లు జారీ చేస్తారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులు సవరించిన ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ పథకం మే 2016లో ప్రారంభమైంది. మొదటి దశలో 80 మిలియన్ల కనెక్షన్ల లక్ష్యం సెప్టెంబర్ 2019లో పూర్తయ్యింది. ఆ తర్వాత ఉజ్వల 2.0 ఆగస్టు 2021లో ప్రారంభమై జనవరి 2022 నాటికి అదనంగా 10 మిలియన్ కనెక్షన్లు జారీ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నవరాత్రి సందర్భంగా 2.5 మిలియన్ల అదనపు కనెక్షన్లను విడుదల చేయడం మహిళల గౌరవానికి ప్రాధాన్యత ఇస్తుందని.. ఇది దుర్గాదేవి వంటి మహిళలను గౌరవించాలనే ప్రధాని మోదీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఉజ్వల పథకం మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కుటుంబాల భవిష్యత్తును మెరుగుపరచడంలో చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని ఆయన అన్నారు.



## డిగ్రీలో సగం..సీట్లు ఖాళీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి)

స్పెషల్ స్పాట్ అడ్మిషన్లతో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 20తో ముగిసింది. డిగ్రీలో ప్రవేశాలు ముగిసినా సీట్లు మాత్రం పూర్తిస్థాయిలో నిండలేదు. ఎన్నడూలేనంతగా ఈ సారి సీట్లు మిగిలిపోయా యి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, నాన్ దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) కాలేజీలు 967 ఉన్నాయి. వీటిలో 4,38, 387 సీట్లు ఉంటే, ఇందులో స్పాట్ అడ్మిషన్లు మినహా 1,96,451 సీట్లు భర్తీ అయ్యా యి. ఇంకా 2,41,936 సీట్లు నిండలేదు. స్పా ట్ అడ్మిషన్లలో భర్తీ అయిన సీట్లు దాదా పు 5 వేల వరకు ఉంటాయి. అంటే ఇప్పటివరకు నిండిన మొత్తం సీట్లు 2,06,451 కాగా, ఇంకా మిగిలిన సీట్లు 2,31,936 ఉన్నాయి. ఇంత మొత్తంలో సీట్లు గతేడాది కూడా మిగల్లేదు. కానీ, సీట్ల పరంగా చూసుకుటే ఈ సారి అత్యధికంగా ఖాళీగా మిగలడం గమనార్హం. 2024-25 విద్యాసంవత్సరంలో మొత్తం 4,57,704 సీట్లకు 2.12 లక్షలు సీట్లు భర్తీకాగా, 2.45 లక్షల సీట్లు ఖాళీగా మిగిలాయి. టాప్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే కాదు.. గురుకులాల్లోనూ ఈ సారి సీట్లు మిగిలాయి. తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలు 79 ఉండగా, ఇందులో 23,614 సీట్లకు 11,257 సీట్లే భర్తీ అయ్యాయి. ఈ నెల 11 వరకు ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం గురుకులాల్లో 12,357 సీట్లు మిగిలాయి. సోషల్ వె ల్ఫేర్ డిగ్రీ కాలేజీల్లో 8,080 సీట్లకు 2,897 సీట్లు మిగలగా, ట్రైబల్ వెల్ఫేర్లో 5,620 సీట్లలో ఇంకా 2,291 సీట్లు నిండలేదు. బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీల్లో 9,914 సీట్లకు 7,169 సీట్లు మిగిలాయి. ఇక దోస్త్ పరిధిలోలేని కాలేజీలు 58 ఉన్నాయి. వీటిలో 36,866 సీట్లకు 16,182 మాత్రమే నిండగా, 20,684 సీట్లు మిగిలాయి. ఇలా మొత్తంగా స్పాట్ అడ్మిషన్లలో సుమారు ఓ 5 వేల సీట్లు నిండాయనుకున్నా, మొత్తం 967 కాలేజీల్లో 4,38,387 సీట్లకు 2,06,451 సీట్లు నిండగా ఇంకా సీట్లు 2,31,936 భర్తీ కాలేదు. మొదటి నుంచీ ఇంతేమొదటి నుంచీ డిగ్రీ కోర్సు ల్లో సీట్లు అత్యధికంగా మిగులుతున్నాయి. బీఎస్సీ, బీఏ, బీకామ్లలో ఒక్క బీకామ్ మినహాయిస్తే మిగతా కోర్సుల్లో విద్యార్థు లు చేరేందుకు ఇష్టపడటంలేదు. డిగ్రీ చేసినవారికి ఉపా ధి అవకాశాలు తక్కువగా ఉండ టం, ఇంటర్ తర్వాత ఇంజినీరింగ్, మెడిసిన్, ఇతరత్రా డిమాం డ్ ఉన్న కోర్సులవైపు విద్యార్థు లు మక్కువ చూపిస్తుండటం దీనికి ప్రధాన కారణం. ఈ క్రమంలోనే ఏటా డిగ్రీలో సీట్లు భారీగా మిగిలిపోతున్నాయి.

## అమెరికా వద్దంటోంది..

# ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్

ముంబై, సెప్టెంబర్ 24, (భారత శక్తి)
అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం.



ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

ప్రయాణం...భారమే

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి. 2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

ఈ ఏడాది ధరల ట్రెండ్స్..

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## రియల్ రంగంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్



హైదరాబాద్, సెప్టెంబర్ 24, (
హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ మాత్రమే గుర్తుకు వచ్చేది. ఆ తర్వాత ట్యాంక్ బండ్.. బుద్ధుడి విగ్రహం.. ఇలా రకరకాల ఐకానిక్ సింబల్స్ వచ్చేసాయి. ఇప్పుడైతే దుర్గం చెరువు వంతెన.. పెద్దపెద్ద ఆకాశ హర్మ్యాలు సరి కొత్తగా చోటుచేసుకున్నాయి. మై హోం, తాజాగా అరబిందో ఇవన్నీ కూడా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో సరికొత్త బెంచ్ మార్క్ సృష్టిస్తున్నాయి. పెద్దపెద్ద అపార్ట్మెంట్స్ కట్టి.. వాటిలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించి దుమ్మురేపే రేంజ్ లో విక్రయిస్తున్నాయి. తెలంగాణలో ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీ హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ డౌన్ అయిందని గగ్గోలు పెడుతుంది. కానీ అందులో ఏమాత్రం వాస్తవం లేదు. ఎందుకంటే అరబిందో ఫార్మా కట్టిన కోహినూర్ అపార్ట్మెంట్స్ లో ఒక్క ఫ్లాట్ విలువ దాదాపు 6 కోట్లు.. దాని పక్కనే యశోద హైటెక్ సిటీ బ్రాంచ్ ఉంటుంది. కోహినూర్ అపార్ట్మెంట్లోని 25వ అంతస్తుకు వెళ్లి చూస్తే హైదరాబాదు నగరం మొత్తం సగం కనిపిస్తూ ఉంటుంది.ఒకప్పుడు ముంబై, గుర్గావ్, నోయిడా ప్రాంతాల్లోనే అపార్ట్మెంట్లకు బీభత్సంగా రేట్లు ఉండేవి. ఇప్పుడు అవన్నీ కూడా హైదరాబాద్ ముందు జుజుబి అయిపోయాయి. చివరికి అంతటి ట్రంప్ కూడా హైదరాబాదులోనే రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నాడు అంటే ఏ స్థాయిలో డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.. విస్తారంగా భూములు.. నడ మంత్రపు సిరికి సంకేతంగా కొత్త కొత్త ఉద్యోగాలు.. అంతకుమించి అనే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు.. ఇవన్నీ కలగలిసి హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సరికొత్త వైపుగా తీసుకెళ్తున్నాయి. ఇది ఎంతవరకు వెళుతుంది.. ఎక్కడి వరకు దారి తీస్తుంది.. ఇంకా ఏ స్థాయిలో పెరుగుతుందనేది ఎవరూ చెప్పలేరు.వాస్తవానికి ఇంతటి ఖరీదైన ఆకాశ హర్మ్యాలలో పెద్ద పెద్ద వాళ్ళు ఉంటారు. కోట్లకు పడగలెత్తిన వారు నివాసం ఉంటారు. కానీ అందులో పాత్రికేయులకు స్థానం ఉంటుందా? ఈ ప్రశ్నకు ఉంటుందనే సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇటీవల కాలంలో పాత్రికేయులు కూడా రాజకీయ నాయకులను మించిపోయారు. అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డారు. నీరా రాడియా ను మించి లాబీయింగ్ చేస్తున్నారు. అందువల్లే కోట్లకు కోట్లు సంపాదించి ఈ స్థాయికి ఎదుగుతున్నారు. అరబిందో ఫార్మా కంపెనీ కోహినూర్ అపార్ట్మెంట్లను నిర్మించిన నేపథ్యంలో.. అందులో ఉన్న ఫ్లాట్లు హాట్ కేకుల మాదిరిగా అమ్ముడు పోయాయట. ఇదే ఉత్సాహంతో మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు అరబిందో కంపెనీ రెడీ అయిందట. ఫార్మా కంపెనీ కంటే ఇందులోనే ఎక్కువగా లాభాలు వస్తూ ఉండడంతో ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ఫ్లాట్లు కట్టాలని నిర్ణయించిందట. ఎంతైనా హైదరాబాద్ చాలా గ్రేట్.. ఎందుకంటే ఇప్పుడు చాలా రిచ్ అయిపోయింది. ఇక్కడ పుట్టి.. ఇక్కడ పెరిగిన వారికి దూరమైపోయింది.. ఎక్కడి నుంచి వచ్చి స్థిరపడిన వారికి బాగా దగ్గర అయిపోయింది. ఎందుకంటే అదంతా డబ్బు మహిమ.

## బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం

లనిజామాబాద్, సెప్టెంబర్ 24, (భారత శక్తి)
బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం రేషన్ కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండగకు చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది.దీంతో ప్రభుత్వంపై మహిళల కొంత వ్యతిరేకత వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని ఈ ఏడాది కొన సాగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరెలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళ శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్ లో భాగంగా వారికి దసరా పండును పురస్కరించుకొని రెండేసి చీరెలను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. నాణ్యత విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది.చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చీరెలను జిల్లాలోని మండలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా చీరెలు రానున్నాయి. అయితే చీరెలను ఎక్కడ భద్రత పరిచేది స్టాక్ పాయింట్ల వివరాలను ప్రభుత్వం ముందే తెప్పించుకుంది.జిల్లాలోని 7 మండల సమాఖ్యలను చీరలను నిల్వ చేసేందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్ హెచ్ జీ సభ్యులకు అందించనున్నారు. గతంలో రేషన్ కార్డు ఆధారంగా అందించగా ప్రస్తుతం స్వశక్తి సభ్యుల వారీగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లాలో 2 లక్షల కు పైగా మహిళా సంఘాల సభ్యులు..



ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్ని సంఘాలు ఉన్నాయి.? ఎంత మంది సభ్యులు ఉన్నారు.? అనే లెక్కలు తీశారు. అంతే గాకుండా మెప్మా సిబ్బందికి పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,79,417 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 24,272 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 2,03,689 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారు.వీరందరికి చీరల పంపిణీ జరగనుంది. డ్రెస్ కోడ్ లో భాగంగా అన్నీ ఒకే రంగుతో ఒకే విధంగా ఉంటాయి. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసీ చీరలు పంపిణీ చేస్తారు. కానీ ఈ సారి మాత్రం ప్రస్తుతం ఒక చీర నే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటి సారి. గత సంవత్సరం ఇవ్వలేదుఅంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేస్తారు. మహిళకు రెండు రకాల చీరలను అందిస్తుండగా ఇందులో ఆరున్నర మీటర్ల చీరలు, 9 మీటర్ల చీరలు ఉంటాయి. చీరల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క చీర సుమారు రూ. 800 విలువ ఉంటుందని చెబుతున్నారు.ఎస్ హెచ్ జీ సభ్యులకు పంపిణీ చేసే చీరెలను రాష్ట్రంలోని వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ఎంపిక చేసిన డిజైన్లలో చీరలు తయారయ్యాయి. మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్కమ్ పై సర్కార్ కసరత్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 24, (భారత శక్తి)
రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థల్లో కీలక మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్ లు మాత్రమే కాకుండా? మరో కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే విషయంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో? కొత్త డిస్కమ్ ఏర్పాటుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. తాజాగా అధికారులు పలు ప్రతిపాదనలను సిద్ధం చేయగా?. సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఇందనశాఖపై సమీక్షించారు. మూడవ డిస్కం ఏర్పాటుకు వీలైనంత తొందరగా పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సంబంధిత పీపీఏ అలొకేషన్, సిబ్బంది, ఆస్తుల విభజన, బకాయిలు, ఇతర అంశాలపై సూచనలు చేశారు. మంత్రిమండలి ఆమోదం తర్వాత మూడో డిస్కంపై ముందుకు వెళ్లాలని చెప్పారు.రాష్ట్రంలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్, నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లతో పాటు మరో డిస్కం ఏర్పాటు ప్రతిపాదనలపై ఇంధన శాఖ సిద్ధం చేసిన ప్రాథమిక ప్రణాళికను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తేవాలన్న ప్రతిపాదనలను వివరించారు.గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై పలు ప్రతిపాదనలు, డీపీఆర్ తయారీకి సంబంధించిన అంశాలను కూడా ముఖ్యమంత్రికి వివరించారు. వీటితో పాటు కోర్ అర్బన్ రీజియన్‌లో విద్యుత్ సబ్ స్టేషన్లను అధునీకరించే అంశాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలపై కీలక ఆదేశాలిచ్చారు. వచ్చే రెండున్నరేళ్లలో కోర్ అర్బన్ రీజియన్‌లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలన్నారు."కోర్ అర్బన్ రీజియన్‌లో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందో గుర్తించాలి. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్మెంట్ చర్యలు చేపట్టాలి. సబ్ స్టేషన్ సామర్థ్యంకన్నా ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు."అవసరమైన చోట సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుకోవాలి. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో అధునాతన సాంకేతికతను ఉపయోగించాలి. విద్యుత్ కేబుళ్లతో పాటు ఇతర కేబుళ్లు సైతం అండర్ గ్రౌండ్ వ్యవస్థను ఉపయోగించుకునేలా ఉండాలి. దీనిపై బెంగుళూరుతో పాటు ఇతర రాష్ట్రాల్లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలి. వచ్చే డిసెంబర్‌లోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలి" అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## కొత్త వాహనాలకు రోడ్ సేఫ్టీ ట్యాక్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 24, (భారత శక్తి) కొత్త వాహనాలు కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నారా?? అయితే మీరు మరో కొత్త ట్యాక్స్ కట్టేందుకు సిద్ధం కావాల్సిందే?! ప్రస్తుతం ఉన్న వెహికిల్ లైఫ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం ఇలా అనేక పలు రకాల ట్యాక్సులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వీటికి తోడుగా మరో ట్యాక్ రాబోతుంది. ఇదే అంశంపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై రోడ్డు భద్రతా సెస్(రోడ్ సెఫ్టీ ట్యాక్స్) విధించాలని రవాణాశాఖ నిర్ణయించింది. ఈ కొత్త ప్రతిపాదనకు సర్కార్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలిసింది. అయితే ఈ ట్యాక్స్ అమల్లోకి రావాలంటే? చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఇదే అంశంపై ప్రభుత్వం కసరత్తు షురూ చేసింది. శాసనసభ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత? ఈ ట్యాక్స్ ను అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది.ఈ కొత్త ట్యాక్స్ నిర్ణయం అమల్లోకి వస్తే?. వాహన రకాన్ని బట్టి ట్యాక్స్ మారుతుంది. కనిష్ఠంగా రూ.2 వేలు ఉంటుందని తెలుస్తోంది. గరిష్ఠంగా రూ.10 వేల వరకు రోడ్డు భద్రత సెస్ కింద వసూలు చేస్తారు. ఈ సెస్సును కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలోనే వసూలు చేయాలని రవాణాశాఖ ప్రతిపాదించింది.రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆదేశాల మేరకు ఈ తరహా నిర్ణయం తీసుకున్నట్లు రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి. రోడ్డు భద్రతా చర్యల అమలు కోసం ఈ సెస్ ను ప్రతిపాదిస్తున్నట్లు తెలుపుతున్నాయి

. ఇలా వచ్చే ఆదాయాన్ని రోడ్డు భద్రతా కార్యక్రమాల నిర్వహణకు మాత్రమే ఖర్చు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనలు వెలువడే సూచనలున్నాయి.అన్ని రకాల వాహనాలకు కాకుండా? కొన్నింటికి మాత్రమే ఈ ట్యాక్స్ ను విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు వినియోగించే వాహనాలతో పాటు ఆటో కార్మికుల జీవనోపాధికి ఉపయోగించే వాహనాల్ని ఈ ట్యాక్స్ నుంచి మినహాయించే అవకాశం ఉంది. రవాణాశాఖ అధికారికంగా విడుదల చేసే వివరాల తర్వాత? ఈ విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ప్రజలపై భారం అత్యంత దారుణం – కేటీఆర్

ఈ కొత్త ట్యాక్స్ నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలుచేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు."రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

"రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీలను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి" అని కేటీఆర్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆయుర్వేద దినోత్సవం : ఆరంభం నుండి ప్రయాణం

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, సెప్టెంబర్ 24:
భారతదేశపు ప్రాచీన వైద్య విధానం ఆయుర్వేదం, ఆరోగ్య సంరక్షణ శాస్త్రం మాత్రమే కాదు, జీవన విధానం కూడా. ఆధునిక కాలంలో దాని కాలాతీత జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి, భారత ప్రభుత్వం 2016లో ఆయుర్వేద దినోత్సవాన్ని ప్రకటించింది, దీనిని ప్రతి సంవత్సరం ధన్వంతరి జయంతి రోజున జరుపుకుంటారు, ఇది ఆయుర్వేదానికి దివ్య వైద్యుడు మరియు చిహ్నం అయిన భగవంతుడు ధన్వంతరి జన్మదినం.
మొదటి ఆయుర్వేద దినోత్సవాన్ని 2016 అక్టోబర్ 28న జరుపుకున్నారు. ఆయుర్వేద, ప్రచారం మరియు ఆరోగ్య నిర్వహణలో దాని సామర్థ్యాన్ని హైలైట్ చేయడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాలక్రమేణా, ఆయుర్వేద దినోత్సవం, ఆయుర్వేద విజ్ఞాన ప్రచారం, అవగాహన మరియు సంక్షేమం కోసం ప్రపంచ వ్యాప్తంగా జరపబడినది.
ఆయుర్వేద దినోత్సవ ప్రధాన లక్ష్యాలు:
ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యం, సామరస్యం మరియు శ్రేయస్సు సూత్రాలను ప్రోత్సహించడం.
ఆయుర్వేదం ద్వారా సమాజంలో వ్యాధి నివారణ ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పించడం.
దినచర్య (రోజువారీ నియమావళి) మరియు రుతుచర్య (కాలానుగుణ ఆహార జీవన శైలి నియంత్రించడంలో) ప్రకారం ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా ప్రజలను ప్రోత్సహించడం.
దీర్ఘకాలిక వ్యాధులు మరియు జీవనశైలి సంబంధిత రుగ్మతలను ఆయుర్వేద సామర్థ్యాన్ని తెలియచేయడం.
ఆయుర్వేద దినోత్సవం యొక్క లబ్ధిదారులు
ఆయుర్వేద దినోత్సవం విస్తృత శ్రేణి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది:
సాధారణ ప్రజలు: ఆరోగ్యకరమైన ఆహారం, జీవనశైలి మరియు నివారణ ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన.
దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు: డయాబెటిస్, ఆర్థరైటిస్, హైపర్ టెన్షన్, ఆస్తమా మరియు చర్మ వ్యాధుల వంటి




పరిస్థితులకు ఆయుర్వేద నిర్వహణ చికిత్సలపై అవగాహన
విద్యార్థులు ఽ యువత: ఆయుర్వేదంలో సాంప్రదాయ జ్ఞానం, పరిశోధనకు అవకాశాలు మరియు భవిష్యత్తు కెరీర్‌ల గురించి అవగాహన.
ఆరోగ్య సంరక్షణ నిపుణులు: ఆయుర్వేదం, ఆధునిక వైద్యం మరియు అనుబంధ శాస్త్రాల మధ్య జ్ఞాన మార్పిడి.
ఆయుర్వేదం యొక్క ప్రత్యేక సహకారాలు
ఆయుర్వేదం దాని సమగ్ర విధానంలో ప్రత్యేకమైనది, మొదట వ్యాధి నివారణ, తరువాత నివారణపై దృష్టి పెడుతుంది. దాని ప్రత్యేక సహకారాలలో కొన్ని:
దినచర్య (రోజువారీ నియమావళి): దీర్ఘాయువు మరియు వ్యాధి నివారణకు ఆరోగ్యకరమైన దినచర్య.
రుతుచార్య (కాలానుగుణ నియమావళి): సమతుల్యతను కాపాడుకోవడానికి కాలానికి అనుగుణంగా ఆహారం మరియు జీవనశైలిని సర్దుబాటు చేయడం.
రసాయన (పునరుజ్జీవన చికిత్స): రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, శక్తిని మెరుగుపరుస్తుంది, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది.
దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ: దీర్ఘకాలిక వ్యాధులకు సురక్షితమైన, సహజమైన మరియు మూల కారణ ఆధారిత పరిష్కారాలను అందిస్తుంది.
అఅఖీయా ? ఆయుర్వేద దినోత్సవ వేడుకలు
ఆయుష్ మంత్రిత్వ శాఖ కింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద శాస్త్రాలు (అఅఖీయా), శాస్త్రీయ పరిశోధన మరియు ప్రజారోగ్య కార్యక్రమాల ద్వారా ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కార్యకలాపాల ద్వారా, 30 పరిధీయ సంస్థలలో ఒకటైన అఅఖీయా, ఖీంఖీఎ, విజయవాడ, ఆయుర్వేదం యొక్క విశ్వసనీయత, ప్రాప్యత మరియు ప్రపంచ గుర్తింపును నిర్ధారిస్తూ, ఆధునిక శాస్త్రంతో సాంప్రదాయ జ్ఞానాన్ని అనుసంధానించడం కొనసాగిస్తున్నాయి.
ప్రత్యేక ఆయుర్వేద దినోత్సవ కార్యకలాపాలు
సంవత్సరాలుగా, ఆయుర్వేద దినోత్సవాన్ని ఆయుర్వేద విజ్ఞానం మరియు అవగాహన కార్యక్రమాలతో మాత్రమే కాకుండా, ఆయుర్వేదాన్ని సమాజానికి దగ్గరగా తీసుకువచ్చే వినూత్న ప్రజా ప్రయోజనార్థ కార్యకలాపాలతో కూడా జరుపుకుంటున. కొన్ని ముఖ్యాంశాలు:

– సాత్విక వంట పోటీలు: ఆరోగ్యకరమగు ఆహార తయారీ నిర్వహించడం ద్వారా రోజువారీ ఆహారంలో శ్రీ అన్నం (మిల్లెట్లు) వాడకాన్ని ప్రోత్సహించడం, తద్వారా ఆయుర్వేదాన్ని అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరంతో అనుసంధానించడం.
– ఆయుర్వేద క్విజ్ ఽ వ్యాస పోటీలు: సాంప్రదాయ జ్ఞానంపై అవగాహన మరియు ఆసక్తిని బలోపేతం చేయడానికి పాఠశాల మరియు కళాశాల విద్యార్థులను నిమగ్నం చేయడం.
– ఎక్స్‌పోలు ఽ మినీ ఎగ్జిబిషన్లు: ఔషధ మొక్కలు, ఆయుర్వేద సూత్రీకరణలు మరియు రసాయన చికిత్సలను ప్రదర్శించడం.
– ఆరోగ్య శిబిరాలు: ఉచిత ాఖఅలు, రోగ నిర్ధారణ శిబిరాలు మరియు దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద మందుల పంపిణీ.
– ప్రకృతి విశ్లేషణ: మీ ఆయుర్వేద శరీర రకాన్ని (వాత ,పిత్త లేదా కఫ) నిర్ణయించడంలో మీకు సహాయపడుతుంది, తద్వారా మీరు మీ ఆహారాన్ని సరిగ్గా ప్లాన్ చేసుకోవచ్చు మరియు మీ ప్రకృతిని సమతుల్యం చేసుకోవచ్చు.
ఆయుర్వేద దినోత్సవములలో చివరి రోజు అయిన ఈ రోజు ధన్వంతరి దినోత్సవనీ సందర్భంగా రారి ? విజయవాడ లో మొదట ధన్వంతరి ప్రార్ధన పిదప ప్రధాన మంత్రి గారి సందేశాన్ని మరియు శు భాకాంక్షలను సిబ్బంధికి మరియు నీజూట రోగులకు తెలియజేయటం జరిగినది. పిదప రోగులకు దినచర్య మరియు ఋతుచర్య ప్రముఖ్యతల గురించి అవగాహన ఇవ్వటం జరిగినది. ఈ సంధర్భంగా రోగులకు ఔషధ మొక్కల ప్రముఖ్యత తెలియజేసి వాటిని వారికి ఇవ్వటం జరిగినది.
ఈ రోజు విశేషంగా సిబ్బంది కి ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యకరమగు వంటకాల తయారీ పై ఉత్సుకతను పెంపొందించేందుకు పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేయటం జరిగినది.
ఈ కార్యక్రమాలను ప్రజలకి చెరవేయటానికి మరియు ఆయుర్వేదం పై ఆసక్తి అవగాహన పెంపొందించేందుకు రేడియొ టాక్ (రేడియో టాక్) ఇవ్వటం జరిగినది.
ఈ కార్యకలాపాలు అన్ని వయసుల సమూహాలు మరియు సంఘాలలో ఆరోగ్యం మరియు స్థిరత్వంలో ఆయుర్వేద ప్రయోజనాలను విస్తరించాయి.
మనస్సు, శరీరం, ఆత్మల మధ్య సమతుల్యతను తెలియజేస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23న ఆయుర్వేద దినోత్సవం జరుపుకోటానికి నిర్ణయించారు . ఇది పగలు మరియు రాత్రి రెండూ సమానంగా ఉండే రోజు అయినందు వలన మానవాళికి మరియు ప్రకృతికి సమతుల్యతను తెలియజేస్తూ ఈ ఉత్సవాలను జరుపాలని నిర్ణయించబడినది.
2016లో ప్రారంభమైనప్పటి నుండి, ఆయుర్వేద దినోత్సవం అంతర్జాతీయ ఆచారంగా మారింది. 2025 థీమ్ "ప్రజలు మరియు భూగ్రహం కోసం ఆయుర్వేదం"తో, ఇది ఆయుర్వేదం యొక్క సామరస్యం, స్థిరత్వం మరియు సమగ్ర శ్రేయస్సు యొక్క దృక్పథాన్ని నొక్కి చెబుతూనే ఉంది. ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా, అన్ని వయసుల మరియు నేపథ్యాల ప్రజలు – విద్యార్థులు, రోగులు, నిపుణులు మరియు ప్రపంచ సమాజం – ఆరోగ్యకరమైన జీవనం, వ్యాధి నివారణ మరియు సమతుల్య జీవితం వైపు మనల్ని నడిపించే ఈ పురాతన శాస్త్రానికి లబ్ధిదారులుగా మారతార ని విజయవాడ,ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ డా. బి. వెంకటేశ్వర్లు తెలిపారు.

## ప్రణాళికతో పని చేద్దాం ప్రగతిని సాధిద్దాం

××××××××××××××××××××××××××××××××××

మనిషి సంఘజీవి
మనిషి ఆర్థిక జీవి
మనిషి రాజకీయ జీవి
మనిషి తమ ఆకాంక్షల
సాధనకు అందివచ్చిన
పనులు చేస్తూ జీవిత
నౌకను కొనసాగిస్తున్నాడు

ప్రస్తుత స్థితికి భవిష్యత్తు
స్థితి గతులకు ప్రగతికి
తానే కర్తఖర్మ క్రియ

మనిషి ఆనందంగా
ఉన్నపుడు రోజంతా
ఉషారుగా పనిచేయడం
భాధగా ఉంటే చేసే
పనులను
మధ్యలో ఆపివేసి
నిరాశ నిస్పహల్లో
కూరుకుపోవద్దు
సమస్యలను సవాళ్లు గా
స్వీకరించాలి
అనుభవాలు పాఠాలై
జీవతానికి
గుణపాఠాలౌతాయి
ఆశావహ దృక్పథంతో
అడుగు ముందుకెయ్యాలి
అభివృద్ధికి సారథులుగా
ఎదుగాలి

ప్రణాళిక వేసుకో ప్రణాళిక
ప్రకారం పని చేసే దక్షత
సామర్థ్యం పెంచుకోవాలి
ప్రణాళిక ప్రకారం పని చేద్దాం
ప్రగతిని సాధిద్దాం

పని చేయడం పై ఇష్టం ఉన్న
లేకున్న పనిని మధ్యలో
ఆపద్దు ప్రగతిని అడ్డుకోవద్దు

మనిషి ప్రకృతిని ధ్వంసం
చేసిన తన ధర్మాన్ని
పాటిస్తుంది
ఏమి ఆశించకుండానే
సమాజానికి సేవ చేస్తుంది

చెట్లు ప్రతిఫలాన్ని
ఆశించకుండా ఫలాలను
ప్రాణ వాయువును
ఇస్తున్నాయి జీవావరణ
పర్యావరణ పరిరక్షణకు
తోడ్పడుతున్నాయి

మనిషి స్వార్థ జీవి
మనిషి ఇవ్వడానికి తన
దగ్గర ఏముందని
ఆత్మవంచన
చేసుకుంటున్నాడు

మానసిక స్థితితో సంబంధం
లేకుండా దృఢదీక్షతో పనిని
కొనసాగిస్తేనే నైపుణ్యం
పెరుగుతుంది
సాధన చేయుమురా నరుడా
సాధ్యం కానిధి లేదురా అన్న
పాటను స్ఫూర్తిగా తీసుకొని
ముందడుగు వేసిప్రగతిని
పురోగతిని సాధించాలి

భయంతోనే బద్ధకంతోనో
అనుమానం తోనో
అవమానంతో ఆదరణ
లేదనో మనం చేసే పనిని
మధ్యలో ఆపద్దు
కర్మ చేయడమే మనిషి
బాధ్యత ప్రతిఫలం
ఆశించవద్దు

నేర్చుకున్న జ్ఞానానికి ప్రతిభ
నైపుణ్యాలను జోడించి
సమాజానికి అందించాలి

మన మాటలు మన
వ్యక్తిత్వాన్ని
మన మానసిక స్థితిని
ప్రతిబింబిస్తాయి

నిరంతర శ్రమ అధ్యయనం
అభ్యాసం సృజన అభివృద్ధి
నూతన ఆవిష్కరణలు
మన జీవనశైలి కావాలి

పనిపై తపన ఆత్మనిర్భరత
లక్ష్యసాధనపై శ్రద్ధ
కార్యశీలత సంకల్పం
పట్టుదల తనపైతనకు
నమ్మకం నైపుణ్యం
ప్రతిభ కుతోద్దైతే
సమగ్ర సమాజ వికాసం
స్వయం స్వమృద్ధి
ప్రగతి పురోగతి సిద్ధించి
సంక్షేమం సౌభాగ్యం
స్వావలంబనే ఆలంబనగా
వికసిత్ భారత్ లక్ష్యం
సాకారమౌతుంది

నేదునూరి కనకయ్య
అధ్యక్షుకు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్944024577



## ధ్యానం ప్రపంచశాంతికి దీప స్తంభం

ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం.
**ధ్యానం యుద్ధాల నివారణ**
ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాల నివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది.
**ధ్యానం శాంతి**
ధ్యానం శాంతి కరుణ ఐక్యత పరోపకారం సహకారం సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం.
**ధ్యానం గొప్ప ఆయుధం**
సమాజంలో సామరస్యం సంఘీభావం సమతా మమత మానవ చైతన్యంకలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానంగొప్పఆయుధం.
**గుణాత్మక మార్పులు**

ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది.
**ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం**
ధ్యానం శాంతి సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది.
**ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం**
ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది.
ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టత భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తిపెరుగుతుంది .
**ధ్యానం బిమందు**
సామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్రశక్తినిపెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాలను పరిష్కరించే ఆయుధం.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం ను పాఠ్యాంశంగా చేర్చి యువతలో మనో నిబ్బరం



ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే విద్య ప్రణాళికలు అమలు చెయ్యాలి.
ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు మీడియా క్రియా శీలక పాత్ర పోషించాలి.
నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

## జీ ఓ 5 ను వెంటనే రద్దు చెయ్యాలి : రాష్ట్ర కాపు జేఏసీ


**బీసీ రిజర్వేషన్ బలిజ కాపు వర్గాలకు అమలు పరచాలి**
**దశల వారి ఉద్యమం -రిలే దీక్షలు. మండలస్థాయి నుండి ఆందోళనలు -**
**త్వరలో రాష్ట్ర కాపు జేఏసీ పక్షాన ఆమరణ దీక్ష చేస్తా: అధ్యక్షులు చందు జనార్దన్**

అనంతపురం,సెప్టెంబర్ 24 (భారత శక్తి ప్రతినిధి):
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీ ఓ 5 ను వెంటనే రద్దు చేయాలనీ గిరి బలిజ లో బలిజ ను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ రాయలసీమ పర్యటన లో భాగంగా అనంతపురంలో బలిజ సంఘ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చందు జనార్దన్ మాట్లాడుతూ దొమ్మరులను కూటమి ప్రభుత్వం గౌరవించదాన్ని బలిజ వర్గాలు స్వాగతిస్తాయి కానీ గిరి బలిజ పేరిట జీ ఓ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయల వారి వంశం గా ఉన్న బలిజల్లో ఇతర కులాన్ని కలపడం బలిజలపై కూటమి ప్రభుత్వ దాడి గా బలిజలు భావిస్తారని విమర్శించారు. తక్షణం జీ ఓ ను రద్దు చేసి గిరి బలిజ లో బలిజను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.దశాబ్దాల కాలం నుండి బలిజ,కాపు వర్గాలు ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ అంశాన్ని పూర్తి చేసి, న్యాయం చేయాలని, బలిజ,కాపు వర్గాల సమస్యల కోసం బీసీ రిజర్వేషన్ కోసం త్వరలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని చందు జనార్దన్ స్పష్టత నిచ్చారు.గత ఎన్నికల్లో రాయలసీమ లో బలిజలకు కూటమి నాయత్వం అన్యాయం చేసిందని ప్రభుత్వం ఏర్పడ్డాక నేటికీ రాజకీయ భాధ్యతల్లో కానీ నామినేటెడ్ పదవుల్లో కానీ అవకాశం ఇవ్వలేదని ఇవ్వాల్సిందే నని చందు జనార్దన్ డిమాండ్ చేసారు. జనాభా దమాషా ప్రకారం 25 శాతం ఉన్న బలిజ లకు దామాషా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాధాన్యత గల స్థానాలు పోస్టింగ్ లు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జే. ఏ. సి అధ్యక్షులు సోమ రౌతు రామకృష్ణ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో ఈ. డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ మరియు బీసీ రిజర్వేషన్ కాపు, బలజ విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వలన కనీసం ఐదు వేల వార్డ్ సెక్రటీస్ ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అదే నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఈ రిజర్వేషన్ అందుబాటులోకి రాకపోవడం వలన డీఎస్సీ పరీక్షల్లో 15 వందలమంది విద్యార్థులు నష్టపోయారు.ఈ కార్యక్రమంలో అనంతపురం బలిజ నాయకులు మంజునాథ్, జి.దివాకర్ (జనసేన),కాశెట్టి సంజీవ రాయుడు (జనసేన), గుర్రం నాగభూషణం మాజీ కార్పొరేటర్,ఆర్.చంద్రశేఖర్ రాయల్, ఏ.మనోహర్,ఎం.పవన్ కుమార్, పావురాల చంద్రశేఖర్,ఆర్ ధనుంజయ, పాండు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు ప్రోత్సహంపై ఎమ్మెల్యేలతో వర్కింగ్ గ్రూప్

**అవినీతిని అరికట్టడం ద్వారా రూ.200కోట్లు ఆదాచేశాం**
**శాసనసభ్యలంతా వీవర్స్ శాలను అధ్యయనం చేయండి**
**అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

అమరావతి: సెప్టెంబర్ 24, (భారత శక్తి)
చేనేత సొసైటీలకు కొంతశాతం యూనిఫాం తయారీ ఆర్డర్ ఇచ్చే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు శాసనసభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. 5వరోజు అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఆప్కోకు ఆర్డర్ ఇస్తే సొసైటీలు సకాలంలో యూనిఫాం సరఫరా చేయలేకపోయారు. చేనేతలను ప్రోత్సహించే అంశంపై గతంలో కూడా పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే ఇందుకోసం స్ట్రక్చరల్



చేంజ్ రావాలి. ప్రభుత్వ టెండరులో సొసైటీలు ఎలా పోటీపడాలనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. దాదాపు 50 నియోజకవర్గాల్లో చేనేతలు ఉన్నారు. యూనిఫామ్ విషయంలో మార్కెట్ ధరల పోటీని ఎలా ఎదుర్కోవాలనే విషయమై సభ్యులందరం కూర్చుని మాట్లాడాలి. ఇందుకోసం నలుగురైదురు సభ్యులతో వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేస్తాం. చేనేత వృత్తిని అందరం కలసికట్టుగా కాపాడాలి, అదే సమయంలో సరైన విధంగా సరఫరా జరిగేలా కూడా చూడాలి. అందరం కలసి చర్చిస్తే శాశ్వతమైన పరిష్కారం లభిస్తుంది. కమిట్ మెంట్ తో చేనేతలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన బాధ్యత ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వదేశీ గురించి చెప్పారు. ఇందులో చేనేత కీలకమైన పాత్ర పోషిస్తుందని మంత్రి చెప్పారు.2019-24 నడుమ స్కూలు విద్యార్థులకు యూనిఫాం కొనుగోలులో అవకతవకలు జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు అందాయి. దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించాం, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెస్ట్ క్వాలిటీతో మంచి ఫ్యాబ్రిక్, డిజైన్ తో విద్యార్థులకు అత్యుత్తమమైన కొత్త యూనిఫాం ఇచ్చాం. గతంలో కంటే డ్యూరబిలిటీ, బ్రీతబిలిటీ ఎక్కువ ఉండే దుస్తులు ఇచ్చాం, బాయ్స్, గర్ల్ కు ఒకే విధమైన యూనిఫాం ఇచ్చాం. పాఠశాల విద్యశాఖలో అయిదేళ్లలో వెయ్యికోట్లు ఆదాచేయాలని అధికారులను ఆదేశించాం. టెండరు విధానం పారదర్శకంగా నడిపించాలని చెప్పాం. దీంతో గతఏడాది సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యార్థులకు అందించే కిట్స్, గుడ్లు, చిక్కీలలో రూ.200 కోట్లు ఆదా చేశాం. ఇదే విధానాన్ని అమలుచేసి అయిదేళ్లలో రూ. వెయ్యికోట్లు ప్రభుత్వ ఖజానాకు ఆదా చేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.చేనేతలను ప్రోత్సహించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో నిర్మాణాత్మకంగా కృషి చేస్తున్నాం. మంగళగిరిలో వీవర్స్ శాల ద్వారా చేనేత కార్మికులకు 40నుంచి 50శాతం ఆదాయం పెంచామని మంత్రి లోకేష్ చెప్పారు. డిజైన్లు, మార్కెటింగ్ పై టాటా టనేరాతో ఒప్పందం చేసుకున్నాం. మా వంతుగా చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నాం. గౌరవ సభ్యులు సమయం ఉన్నపుడు వీవర్స్ శాలను సందర్శించాలి. చేనేతలకు మెరుగైన ఉపాధి, ఆదాయం వచ్చేలా మార్కెట్ లింక్ చేసే అంశాన్ని అధ్యయనం చేయాలి. మేం మూడున్నరేళ్లుగా వీవర్స్ శాల ద్వారా చేనేతల ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నాం. అయినప్పటికీ ఈ వ్యవస్థలో ఇంకా దళారులు ఉన్నారు, చేనేతలను కాపాడుకునేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక అమలుచేయాల్సి ఉంది. చేనేతలు వృత్తిపరంగా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు.

# సిద్దిలకుంటలో ఘనంగా గల్ఫ్ బతుకమ్మ వేడుకలు..

– గల్ఫ్ ఎడారి కార్మికులకు... బతుకమ్మ లాంటి భరోసా ఇచ్చిన సీఎం రేవంతన్న !!
– గల్ఫ్ బాధితులను, భాగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ %ం% టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో... బుధవారం (24.09.2025) సిద్దిలకుంట శివాలయం వద్ద గల్ఫ్ వలస కార్మిక కుటుంబ సభ్యులు బతుకమ్మ ను పేర్చి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లిన తమ అన్నదమ్ములు మరియు బంధుమిత్రులు క్షేమంగా ఉండాలని, సంతోషంగా ఇంటికి తిరిగి రావాలని పాటల రూపంలో ఆ గౌరమ్మను వేడుకున్నారు.
ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ గల్ఫ్ కార్మికుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో.... తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబెర్ స్వదేశ్ పరికిపండ్ల , గ్రామ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గల్ఫ్ ఎడారి కార్మికులకు... బతుకమ్మ లాంటి భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, గల్ఫ్ బాధితులను, భాగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా 'గల్ఫ్ బతుకమ్మ' వేడుకలను నిర్వహిస్తున్నామని సోన్ కాంగ్రెస్ నాయకురాలు రేఖా ప్రసాద్ గౌడ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు వాసవి, నాయకులు శశిమాల, కొమ్ము గీత, సురేఖ, అనిత గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (భారత శక్తి) :బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్ల నియామకం



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి) సెప్టెంబర్24:
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్)వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్ల ను నియమిస్తూ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య తెలిపారు. వరంగల్ నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, అతిథిలుగా సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్,రాజశేఖర్, దయాసాగర్, రఘు లు హాజరై వరంగల్ జిల్లా నూతన కమిటీని నియమించడం జరిగింది. వరంగల్ జిల్లా నూతన కమిటీలో కందికట్ల వెంకట్ ను టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు మహాసభల సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ కందికట్ల మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని,జర్నలిస్టుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెంకట్ కందికట్ల అన్నారు.

# మాతా శిశు కేంద్రంలో శిశువుల దత్తత

పిల్లలు లేని దంపతులకు జిల్లా కలెక్టర్ అందజేత



కరీంనగర్, సెప్టెంబర్ 24(భారత శక్తి): నగరంలోని మాతా శిశు గృహ కేంద్రంలో పెరుగుతున్న 6 నెలలు వయస్సున్న ఇద్దరు మగ శిశువులను ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు చెందిన ఇద్దరికి, పిల్లలు లేని దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి. సి. పి. ఓ పర్వీన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఎల్ సి పి ఓ రాజు, రాజ్ కుమార్, సాదినేని రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కలిసికట్టుగా నడుద్దాం

## ఎమ్మెల్యే కవ్వంపల్లితో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్, సెప్టెంబర్ 24 (భారత శక్తి)
మానేరు వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషిచేసి రూ. 77 కోట్లు మంజూరు చేయించిన
కేంద్ర మంత్రి బండి సంజయ్ కి బుధవారం మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, గన్నేరువరం మండల ప్రజలు శ్రీ మహాశక్తి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు .
మీ అందరి సహకారంతోనే మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమయిందన్నారు. ప్రజల బలమైన కోరిక, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పట్టుదల నన్ను ముందుకు నడిపించాయని , ఆ దిశలోనే కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ కి పలుమార్లు వంతెన నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసి రూ 77 కోట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. గన్నేరువరం మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దశాబ్దన్నర కాలంగా మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. ఐక్య కార్యాచరణ సమితి పేరుతో మండల ప్రజలంతా ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లుసహా అనేక ఉద్యమాలు నిర్వహించారు. తొలిసారి ఎంపీగా పోటీ చేసే సమయంలో ఉద్యమానికి బాసటగా నిలిచారు. గెలిస్తే బ్రిడ్జి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లుగా ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చేశారు. కేంద్రం వద్దకు ప్రతిపాదనలు రాగానే కేంద్ర రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, ఆ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి గన్నేరు వరం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరీ తాజాగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేశారు. మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు గుండ్లపల్లి పోతూరు రోడ్, బావూపేట ఖాజీపూర్ రోడ్డు నిర్మాణంవల్ల గన్నేరు వరంతోపాటు బెజ్జంకి, ఇల్లంతకుంట, కొత్తపల్లి, కరీంనగర్ మండలాల ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ బ్రిడ్జి లేకపోవడంవల్ల గన్నేరువరం నుండి కరీంనగర్ కు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి ఉంటుంది. దాదాపు 40 కి.మీల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. తాజాగా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యితే దాదాపు 30 కి.మీలకు పైగా దూరం తగ్గనుంది. చదువుకోవడానికి ప్రతిరోజు కరీంనగర్ వెళ్లే విద్యార్థులతోపాటు వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే ప్రజలందరికీ ఎంతో ప్రయోజనం చేకూరబోతోంది. ఈ బ్రిడ్జి నిర్మించాలంటూ దశాబ్దన్నర కాలంగా పోరాడుతున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ తీరబోతోంది.

# పేదల ఆత్మగౌరవానికి చిరునామాఇందిరమ్మ ఇళ్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) సెప్టెంబర్ 24:
పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
ఆరెంపుల గ్రామంలో నిర్మించి పూర్తి చేసిన జెల్ల విజయ కుమారి, చెన్నబోయిన నరేష్, షేక్ నాగుల్ పాషా, చిర్ర రాజ్యం, సమర్థపు మమత, షేక్ రంజాన్ పాషా లకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిర్ర రాజ్యం ఇంట్లో మంత్రి, కలెక్టర్, సిపి లు భోజనం చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు.
ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పోరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. గత పాలకులు పేదల సొంతింటి నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని, ధనార్జన కోసం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయంలోనే కూలిపోయిందని అన్నారు. గత పాలకులు చేసిన భారీ అప్పులు, కుదేలైన ఆర్థిక వ్యవస్థ ఉన్న సమయంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గంలో నేడు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.
పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. 15 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ద్వారా శంకుస్థాపన చేశామని, సన్న వడ్లకు క్వింటాకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరెంపుల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 6 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోష కరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. మన ఖమ్మం జిల్లాలో మొదటి విడత క్రింద 16 వేల 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే 14 వేలకు పైగా ఇండ్లు మార్కింగ్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 142 కోట్ల రూపాయలు 10 వేల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో జమ చేశామని అన్నారు.
అనంతరం ఆరెంపుల నుండి ఖమ్మం – వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా యన్.డి.ఆర్. గోదాము వరకు 77 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పశు సంవర్ధక ఉప కేంద్రం నూతన భవనం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలకు,ఎం.పి.పి.ఎస్. ఆరెంపులలో 13.50 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. తదనంతరం ఆరెంపుల జెడ్పీ హెచ్.ఎస్. పాఠశాల ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను, మంజూరైన నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు హరినాథ బాబు, వెన్నపూసల సీతారాములు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో శ్రీదేవి, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# వ్యభిచార వ్యాపార మూఠా గుట్టు రట్టు చేసిన నిర్మల్ జిల్లా పోలీసులు

పక్క సమాచారం తో ఆకస్మిత దాడి చేసి వ్యాపారం చేసే వారిని మరియు విటుల అరెస్ట్.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 (భారత శక్తి) :నిర్మల్ జిల్లా కేంద్రంలో గత కొన్ని నెలలుగా నిర్మల్ టౌన్ పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతంలో ఒక ఇంటిని కేంద్రంగా చేసుకొని కొందరు మహిళలు కలిసి వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని చుట్టుముట్టి, లోపలికి వెళ్లి వెతికి వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్న మహిళలను, ఒక బాధితురాలిని, అలాగే ఒక విటుడిని పట్టుకోవడం జరిగింది. ఇంకా ఇట్టి వ్యాపారం వెనుక ఉన్నారని వారి వివరాలు విచారణలో సేకరించటం జరుగును.
ఒక మహిళా కొంత మంది మహిళలకు మయా మాటలు చెప్పి ఇట్టి వ్యభిచార రంగంలోకి డబ్బు ఆశ చూపి దింపుతుంది. ప్రతి రోజు కొంత మంది మహిళలను తీసుకుని వచ్చి విటులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చి ఇట్టి వ్యాపారం నాడుపుతుంది. ఈమె మాయ మాటలతో ఎంతో మంది జీవితను నాశనం చేయటం జరిగినది. డబ్బులు సులబంగా సంపాదించవచ్చు అనే అత్యాస తో ఇట్టి చట్ట వ్యతిరేక పనులు చేయటం జరిగుతుంది. ఈ వ్యాపారం లో చాలామంది ఉన్నట్టు విచారణలో తేలింది. నేర స్థలంలో పోలీసులు మద్యం సీసాలు స్వాధీనం చేసుకు న్నారు. పట్టుబడిన వారందరినీ పోలీస్ అదుపులోకి తీసుకొని, పి ఐ టి ఏ. చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, మాట్లాడుతూ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సూచించారు.
– ఇలాంటి కార్యకలాపాల వలన సమాజంలో యువత దారి తప్పే ప్రమాదం ఉందని, కుటుంబాలు నాశనం కావచ్చని హెచ్చరించారు.
– వ్యభిచార గృహాలు అనేవి కేవలం అనైతికతకే కాదని, మాదక ద్రవ్యాలు, మద్యం, నేరాలకు కేంద్రాలుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కాబట్టి పోలీసులు ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు.
– మహిళల గౌరవ రక్షణ, యువత భవిష్యత్తు పరిరక్షణ, సమాజ నైతిక విలువల పరిరక్షణ కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.
– ప్రజలు కూడా తమ పరిసరాలలో ఇలాంటి అనైతిక కార్యకలాపాలు గమనించిన వెంటనే 100 నంబర్‌కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
– "పోలీసులు %–% ప్రజలు కలిసి పనిచేస్తేనే ఇటువంటి చెడు అలవాట్లు, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలన చెందుతాయి" అని ఎస్పీ అన్నారు.
– "సమాజ శ్రేయస్సు, ప్రజల భద్రత మా లక్ష్యం. అందుకే నిర్మల్ పోలీస్ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది" అని ఎస్పీ గారు స్పష్టం చేశారు.
అరెస్ట్ చేసిన వారి వివరాలు :
. నాఫీస్ బేగం,శాంతి నగర్ ,నిర్మల్
. బిల్కిస్ చాంద్, నిర్మల్
. మహమ్మద్ ఇర్షాద్ ,గాజులపేట,నిర్మల్
స్వాదీన పరచుకున్న వస్తువులు..
2 మొబైలు ఫోన్ లు
మద్యం సీసాలు
కొండోమ్ పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 28 న ప్రపంచ రాబీస్ దినోత్సవంను జరుపుకుంటుంది



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్24:ఈ నెల 28 వ తేదీ ఆదివారం రోజున హనుమకొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణలో రాబీస్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని అవగాహన సదస్సును పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఉచిత రాబీస్ వ్యాధి నివారణ టీకాలను హనుమకొండ జిల్లాలోని బాలసముద్రంలో పెట్ పార్కు నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వారి ఛాంబర్ లో డాక్టర్ వై. రాధాకిషన్ , డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్, మారుతి, శ్రీను, శ్రీకాంత్, గౌతం, సాయి, రంజిత్, అయ్యప్ప తదితరుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ తేదీ మొదటి యాంటీ రాబిస్ వ్యాక్సిన్‌ను తయారు చేసిన లూయిస్ పాశ్చర్ వార్షికోత్సవం సందర్భంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమాన్ని డాగ్ బ్రీడర్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో జరిపిస్తున్నారు. హనుమకొండ జిల్లాలోని లిడాగ్ బ్రీడర్స్ అసోసియేషన్‌లి వారు జిల్లాలో ఉన్న కుక్కల యజమానులను తీసుకుని వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. రాబీస్ అనేది కుక్క కాటుతో సంభవించే వైరస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ వ్యాధి వలన జ్వరం, తలనొప్పి, బలహీనత,నీటిని చూసి భయపడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కావున నివారణ ఒక్కటే సరైన మార్గం, ఈ వ్యాధి సోకితే రక్షించడం అసాధ్యం కావున కుక్క కాటు వేసిన వెంటనే ఆలస్యం చేయకుండా టీకాలు వేయించుకోవాలని, పెంపుడు కుక్కలకు టీకాలు క్రమం తప్పకుండా, షెడ్యూల్ ప్రకారంగా వేయించుకోవాలని జిల్లా పశు వైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై. రాధాకిషన్ తెలిపారు.
జులై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ప్రతి పశు వైద్యశాలలో ఈ టీకాల డ్రైవ్ ను చేపట్టి కుక్కలు, పిల్లలకు ఉచిత టీకాలు నిర్వహిస్తారని,అలాగే ప్రతి రోజు ప్రతి పశువైద్య శాలలో ఉచిత టీకాలను నిర్వహిస్తారని తెలిపారు.

# ప్రముఖ విద్యావేత్త జాతీయవాది' ఎబివిపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కీ"శే" గుజ్జుల నర్సయ్య

**కీ"శే" గుజ్జుల నర్సయ్య**
**సెప్టెంబర్ 24 న మూడవ వర్ధంతి.**
**( జననం 6-8-1942 '**
**మరణం 24-9-2022 సందర్భంగా)**

ప్రముఖ విద్యావేత్త' జాతీయవాది వివేకానంద జీవిత విశేషాల మీద సమగ్రమైన అవగాహన కలిగిన ప్రముఖ వక్త. వివేకానందుని బోధనలను యువతలో విశేష ప్రచారం చేసిన గొప్ప చైతన్య వాది. 'హిందూ ధర్మ పరిరక్షణకు' దేశ సాంస్కృతిక విలువల రక్షణకు తుది వరకు కృషి చేసిన వ్యక్తి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(%ాాదీవూ%)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 'మాజీ అధ్యక్షులు'అఖిల భారత స్థాయిలోఎ'బి'వి'పికి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి గణనీయమైన స్థాయిలో సేవలు చేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థి పరిషత్ కార్యక్రమాల విస్తరణలో 'విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించుటలో క్రియాశీలక పాత్ర పోషించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులుగా భాజాపా పటిష్ఠతకు విశేష కృషి చేసిన కీర్తిశేషులు నరసయ్య గారు సెప్టెంబర్ 24 ' 2022 వరంగల్లో మరణించారు.

గుజ్జుల నరసయ్య గారికి బార్య రాజ్యలక్ష్మి' ముగ్గురు కుమార్తెలు ' ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి వైద్యులుగా ఒక అబ్బాయి అమెరికా లో సాఫ్టువేర్ ఇంజనీర్ గా మరొక అమ్మాయి ఫార్మసీ రంగంలో ఉన్నారు.

గుజ్జుల నర్సయ్య జననం

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామం ప్రస్తుతం జనగాం జిల్లా రఘునాథ్ పల్లి మండలం' మండెలగూడెం గ్రామంలో ( ఖిలాషాపూర్ దగ్గర) 1942 ఆగస్టు8 జన్మించారు.

లిగుజ్జుల నర్సయ్య' ఆర్' ఎస్' ఎస్' లో ప్రవేశంలి గుజ్జుల నర్సయ్య ఆర్ 'ఎస్ ఎస్' లో1952 రాష్ట్రీయ స్వయం సేవక సంఘంలో చేరారు. స్వయం సేవక్ గా తన జీవితాన్ని ప్రారంభించారు. విస్తృత స్థాయిలో సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు.

లిఎ బి'వి'పి కార్యకర్తగా విద్యా రంగ ప్రవేశం

1967లో అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యకర్తగా విద్యారంగంలో ప్రవేశించారు.

ఉద్యోగ జీవితం

1981 లో ఆయన ఇంగ్లీష్ లెక్చరర్ గా తన ఉద్యోగ జీవితాన్ని మొదలుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లెక్చరర్స్ అసోసియేష
న్ లో క్రియాశీలక పాత్ర పోషించి లెక్చరర్ ఎదుర్కుంటున్న దీర్ఘకాలిక సర్వీస్ సమస్యలు ఆర్థిక సమస్యలు పరిష్కరించి ఆదర్శనాయకునిగా గుర్తింపు పొందారు.

గుజ్జుల నర్సయ్య- విద్యా సదస్సులు

విద్యారంగ సమస్యలపై నిర్వహించిన పలు జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలను సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా రంగములో మౌలిక వసతుల కల్పన విద్యా బోధన సౌకర్యాల కల్పన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించారు.

సులభ శైలిలో భోధన ఇంగ్లీష్ భాష పై శ్రద్ధ పెంచారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై శ్రద్ధ కలిగించడానికి సులభ శైలిలో బోధించే వారు. ఇంగ్లీష్ భాష పై విద్యార్థులకు ఉన్న ఫోబియాను పోగొట్టి ఇంగ్లీష్ భాష పై ఇష్టాన్ని పెంచే వారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాష అధ్యయనం పట్ల ఆసక్తి మెలుకువలు నేర్పించిన ఉత్తమ అధ్యాపక
కులుగా గుర్తింపు పొందారు.

పేద విద్యార్థులకు ఉన్నత విద్యా ఆర్థిక సహాయంలి

గ్రామీణ 'ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి ఆర్థిక సహాయం అందించేవారు. వారు జీవితంలో స్థిరపడడానికి కావలసిన సహాయ సహకారం



కీ॥శే॥శ్రీ గుజ్జుల నర్సయ్య గారు మరణం: 24.09.2022

అందించి విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపిన అధ్యాపకులు.

1986రాష్ట్ర ఎ'బి'వి'పి అధ్యక్ష బాధ్యతలు

1986లో ఏ'బీ'వీ'పీ 'రాష్ట్ర అధ్యక్షులుగా ఆయన బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రంలో వామపక్ష భావజాలం కలిగిన విద్యార్థి సంఘాలతో జరిగిన అనేక సంఘర్షణా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణ పరిధిలోగల జిల్లాల్లో విశేష పర్యటనలు చేసి విద్యార్థి పరిషత్ కార్యకర్తల్లో జాతీయవాద దృక్పథాన్ని ప్రేరేపించిన ప్రభావశీలి .1992లో ఆయన ఏ'బీ'వీ'పీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా వ్యవహరించారు. కొంతకాలం వరంగల్ "విభాగ్ ప్రముఖ్ "బాధ్యత నిర్వహించారు. ఎ'బి'వి'పి సంస్థకు పూర్తి సమయ కార్యకర్తలుగా వరంగల్ నుండి దేశ నలుమూలల పనిచేయడానికి వెళ్లడంలో వీరి కృషిఅనన్య సామాన్యం. ఎంతో మందికి పూర్తి సమయ కార్యకర్తలకు వీరి ఉపన్యాసం మార్గదర్శనం. దేశం క్లిష్ట పరిస్థితుల్లో జాతీయవాద వ్యాప్తి కోసం నిరంతరం పరితపించిన మహానుభావుడు. అయోధ్య రామమందిర నిర్మాణ కార్యక్రమాల్లో వీరు క్రియాశీలకంగా వ్యవహరించారు.

ఉత్తమ అధ్యాపకత్వం

విద్యార్థుల రాణింపు

గుజ్జల నర్సయ్య గారు ఉత్తమ అధ్యాపకులు. వీరి మార్గదర్షణంలో చదువుకున్న విద్యార్థులు జాతీయ' అంతర్జాతీయ స్థాయిలో గణనీయమైన సేవలు అందించడం గమనార్హం .వీరి వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఉత్తమ సేవలు చేస్తూ అనేక రంగాల్లో రాణిస్తున్నారు.

బీహార్ విశ్వవిద్యాలయం మెంబర్గా సేవలులి గుజ్జుల నర్సయ్య గారు ఉన్నత విద్య వ్యాప్తికి అభివృద్ధికి విశేష కృషి చేశారు. నర్సయ్య గారు

బీహార్ విశ్వవిద్యాలయం ఈ'సీ మెంబర్ గా ఆయన చాలా కాలం సేవలు అందించారు.

లి2001లో ఉద్యోగ విరమణ

2001లో హనుమకొండలోని కాకతీయ డిగ్రీకళాశాల) నుండి ఇంగ్లీషు లెక్చరర్ గా ఉద్యోగ విరమణ చేశారు. 2007లో భారత జనతా పార్టీ పక్షాన ఎమ్మెల్సీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఆయన ఇంగ్లీష్ లెక్చరర్ గా వడ్డేపల్లిలోని పింగళి కాలేజీలో ' మంథని మంచిర్యాల 'పెద్దపల్లి హుజురాబాద్' డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేశారు. విద్యారంగానికి అవిరమైన కృషి చేశారు.

సామాజిక చైతన్యశీ

రాష్ట్రంలో జూనియర్' డిగ్రీ కళాశాలలు నిర్వహించిన జాతీయ సేవా పథకం(%చీూ%) శిభిరాల్లో "జాతీయ పునర్ నిర్మాణంలో యువత పాత్ర "అనే అంశంపై అనర్ఘంగా ఉపన్యసించి యువతలో సేవాభావం దేశభక్తి 'సంకల్ప భావం 'మనోధైర్యం 'అంకితభావం దేశం కోసం సమర్పణ భావవ్యాప్తికి మానవీయ విలువల ప్రాముఖ్యత గురించి యువతలో అవగాహన కల్పించిన గొప్ప సామాజిక చైతన్య శీలి.

జాతీయ వాది

జాతీయవాద భావాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ అనేక సభలలో ఆయన అనర్గళంగా మాట్లాడుతుండే వారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హన్మకొండ చౌరస్తాలోని వేదికపై ఆయన ప్రసంగాలు ప్రజలకు ఆలోచించే విధంగా సాగేవి. దేవి నవరాత్రులు శ్రీరామనవమి ఉత్సవాలలో ధార్మిక ఉపన్యాసాలు ఇచ్చి దేశ సంస్కృతి ' ఆధ్యాత్మికత పరివాప్తికి విశేష కృషి చేశారు. నక్సలైట్ల చేతిలో ఏ'బీ'వీ'పీ కార్యకర్తలు మరణించిన సమయంలో మొక్కవోని ధైర్యంతో వెళ్లి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన సందర్భాలు అనేకం.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర

తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాల్లో విద్యార్థులను జాగృతి చేయడంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఉద్యమం సరైన మార్గంలో నడవాలని విద్యార్థులు శాంతియుత నిర్మాణాత్మక మార్గం ద్వారా ముందుకు వెళ్లాలని విద్యార్థి నాయకులకు మార్గదర్శనం చేసే వారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎ'బి'వి'పి చేపట్టిన పాదయాత్రకు పాటలు' మాటలు అందించడంలో కీలకపాత్ర పోషించారు. కీర్తి" శే"గుజ్జుల నర్సయ్య సార్ మరణం విద్యారంగానికి సామాజిక చైతన్యానికి తీరనిలోటువారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వ్యక్తిగతంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి.

నేదునూరి కనకయ్య

రాష్ట్ర అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక 'తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం 'తెలంగాణ వికాస వేదిక' కరీంనగర్ 9440245771


## అర్బన్ పోలీసింగ్ పై దృష్టిసారించాలి - రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెంచాలి -సి పి



కరీంనగర్, సెప్టెంబర్ 24(భారత శక్తి):
రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెంచి, వారి కదలికలను గమనించాలని పోలీస్ కమిషనర్ గౌస్ అలం అన్నారు. పోలీసులు అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలియజేశారు. బుధవారం కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సందర్శించారు. అనంతరం సిపి ఎసిపి కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై వివరాలు దానికి గల కారణాలు తెలుసుకున్నారు. వెంటనే ఆ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలనీ, అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలనీ సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘాను ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనించాలని చెప్పారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, దానిబారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచి, పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలనీ ఆదేశించారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, ఉక్కుపాదం మోపాలన్నారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్, టూ, త్రీ టౌన్ సిఐలు రామ్ చందర్ రావు, సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి, మహిళా సిఐ శ్రీలత ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడ బస్తీ దవాఖానను సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 24: బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ తో కలిసి కామారెడ్డి పట్టణంలోని హరిజన వాడ బస్తీ దవాఖానను సందర్శించి బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బస్తి దావఖానకు వచ్చినటువంటి రోగులను బస్తీ దావఖానాలో అందుతున్నటువంటి వైద్య సేవలను అడిగి తెలుసుకుని వారికి బస్తీ దవాఖాన యొక్క ప్రాధాన్యతను వివరించి ఎలాంటి వైద్యసేవలు అవసరమైన తక్షణమే బస్తీ దవాఖానను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. అలాగే అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రితో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్తీ దవఖానకు పక్కన నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణం పరిశీలించి నాణ్యతగా, వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారుఈ కార్యక్రమంలో కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## అత్యంత పేరు మోసిన నేరస్తుడుని అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 ( భారత శక్తి) :నిర్మల్ మహారాష్ట్ర లోని ధర్మబాద్ కేంద్రంగా ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ, ఇసుక అక్రమ రవాణా , బియ్యం అక్రమ రవాణా మరియు ఇంకా ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న పేరు మోసిన నేరస్థుడు షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం ని అరెస్ట్ చేసిన నిర్మల్ పట్టణ పోలీసులు.

షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం అనే వ్యక్తి ధర్మబాద్ లో నివాసం ఉంటూ నిర్మల్ తో పాటు చుట్టూ పక్కన గల అయిదు, ఆరు జిల్లాలలో ఇసుక అక్రమ రవాణా చేయటం మరియు పిడిఎస్ బియ్యాన్ని పాలిసింగ్ చేసి ఎక్కువ దరలకు అమ్మటం వంటి ఆక్రమాలు చేస్తుంటాడు. జిల్లాలో కొంత మంది సహాయంతో చట్ట వ్యతిరేక పనులు చేస్తూ చట్టానికి దొరకకుండా ఉంటాడు, ఇలాంటి నేరస్థున్ని నిర్మల్ పోలీసులు పక్క సమాచారంతో చాక చక్యంగా పట్టుకోవటం జరిగినది. నిర్మల్ జిల్లాలో గ్రామాల నుండి పీడీఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సగటం లేదు అని మహారాష్ట్ర లో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిరిగి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు. సన్నగా పాలిష్ చేసి తీసుకువచ్చిన బియ్యాన్ని జిల్లా లో మరియు చుట్టూ పక్కల గల జిల్లాలలో ఎక్కువ దరకి అమ్ముతున్నారు. షేక్ రౌఫ్ ఇసుకని తక్కువ రేటుకి కొని చుట్టూ పక్కల గల జిల్లాలలో ఎక్కువ దరకి అమ్మితమ వల్ల ప్రభుత్వ ఖజానకి నష్టం వస్తుంది అని తెలిసి కూడా ఇట్టి ఇసుక అక్రమ రవాణా వ్యాపారం చేస్తున్నాడు. ఇట్టి వ్యాపారాల కోసం పెద్ద లారీలను ఉపయోగిస్తుంటాడు. గతం లో భైంసా లో 12 టైర్ల లారీ ని జప్తు చేయటం జరిగినది.

నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్‌కు చెందిన షేక్ తాహెర్ బియ్యం దందా చేస్తాడు. ఈ క్రమంలో ధర్మాబాద్ (మహారాష్ట్ర) కు చెందిన షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం మరియు అతని భాగస్వామి రాహీజ్ (నివాసం: భైంసా) లకు రైస్ సంబంధిత లావాదేవీలలో రూ. 4 లక్షలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విషయంలో లావాదేవీల పరిష్కారానికి దందాలు చూసే ఇబ్రహీం బిల్డర్ అలియాస్ మహ్మద్ అబ్దుల్ ఇబ్రహీం కు రూ. 1.50 లక్షల సుపారి ఒప్పందం కుదుర్చుకొని, ఐదుగురితో కలిసి పథకం ప్రకారం 02-07-2025 న భైంసా నుండి నిర్మల్‌కు వచ్చి, షేక్ తాహెర్ బంధువును, బొలెరో వాహనం డ్రైవర్ పై దాడి చేసి కిడ్నాప్ చేశారు.

ఈ ఘటనలో 05-07-2025 రోజున పోలీసులు ఇబ్రహీం బిల్డర్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపగా, బుధవారం రోజు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రధాన నిందితుడు అయిన షేక్ రౌఫ్ రహీం ను నాందేడ్ (మహారాష్ట్ర) లో పట్టుకొని, నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి రిమాండ్‌కు పంపించబడినది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, మాట్లాడుతూ బియ్యం దందా, అక్రమ రవాణా, దేకాయిటి, సుపారి తీసుకొని




దాడులు చేయడం వంటి క్రిమినల్ చర్యలు సమాజంలో కల్లోలం సృష్టిస్తాయి. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిని నిర్మల్ పోలీస్ కఠినంగా ఎదుర్కొంటుంది. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించే ప్రయత్నం చేస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.

ఇప్పటికే భైంసా సబ్ డివిజన్‌లో సంచలనాత్మకంగా వెలుగులోకి వచ్చిన పిడిఎస్ రైస్ అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించాము. ఇప్పుడు నిర్మల్ టౌన్ పరిధిలో జరిగిన డేకాయిటి కేసులో కూడా ప్రధాన నిందితుడు పట్టుబడడం, పోలీస్ శాఖ సమర్థతకు నిదర్శనం అని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా అక్రమ వ్యాపారాలు, దందాలు, రౌడీషీట్లు లేదా క్రిమినల్ గ్యాంగ్‌లు ఉండే అవకాశం లేదు. ఇలాంటి నేరస్తులు చట్టం ముందు తప్పక తల వంచాల్సిందే. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. ఎవరైనా ఇలాంటి అక్రమాల గురించి సమాచారం ఇస్తే పోలీస్ గోప్యంగా తీసుకొని వెంటనే చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, సమాజం శాంతి భద్రతలకు సహకరించాలి. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీ రక్షణ కోసం ఉంటుంది. అక్రమాలకు పాల్పడే వారికి నిర్మల్ జిల్లాలో ఎలాంటి స్థలం ఉండదని మళ్లీ ఒకసారి హెచ్చరిస్తున్నాను అని ఎస్పీ స్పష్టం చేశారు.

నిందితుని వివరాలు:
షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం
S/o షేక్ రహీం, వయస్సు: 36 సంవత్సరాలు
సిద్దార్థనగర్, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర
నిందితుని పైన నమోదైన కేసులు:
- భైంసా టౌన్ పోలీస్ స్టేషన్ – క్రైమ్ నంబర్: 44/2025
- బాసర పోలీస్ స్టేషన్ – క్రైమ్ నంబర్లు: 15/2025, 40/2025
- నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ %-% క్రైమ్ నంబర్: 407/2025

తానూర్ పోలీస్ స్టేషన్ – క్రైమ్ నంబర్: 93/2025. కేసు నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నర్వాడే వసంత్ రావు

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 24 ( భారత శక్తి) :నిర్మల్ నర్వాడే వసంత్ రావు ఉత్తమ ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేయబడింది.


విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఈ శు భావసరాన్ని పురస్కరించుకొని, చిన్నపిల్లల వైద్యులు, విజయ ఆనంద్, వసంత్ రావు ని శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వసంత్ రావు కుటుంబ సభ్యులు కూడా పాల్గొని ఆనందాన్ని వ్యక్తపరిచారు.



## ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, సెప్టెంబర్ 24(భారత శక్తి ప్రతినిధి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. సమర్థవంతంగా అమలు చేసి.. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో.. వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. ఇప్పటికే కొన్ని విభాగాలలో ఆయా ప్రమాణికాల్లో లక్ష్యం సాధించామని, ఇంకనూ కొన్ని శాఖల్లో అన్ని పారమీటర్లలో 100% లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే ఆకాంక్ష బ్లాకుల లక్ష్యసాధనలో భాగంగా సికే దిన్నె, జమ్మలమడుగు మండలాల్లో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ప్రధానంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న, జరిగిన ప్రగతిపై ఎడిపి యంగ్ ప్రొఫెషనల్ విష్ణుతేజ పిపిటి ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంతేకాకుండా ఎడ్యుకేషన్, వ్యవసాయం – అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు – స్కిల్ డెవెలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## రైతును రాజు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**గిడ్డంగుల సంస్థ సామర్థ్యం మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల పెంపుకు చర్యలు**
**సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేస్తాం**
**ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెంలో శీతల గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) సెప్టెంబర్ 24:
రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు

## సందీప్ వంగా చిత్రంలో అనంతిక



'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. త్వరలో ఆయన ప్రభాస్‌తో 'స్పిరిట్' సినిమాని పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే మరోవైపు ఆయన నిర్మాతగానూ ఓ చిన్న సినిమాకి శ్రీకారం చుట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. తన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌పై రూపొందనున్న ఆ ప్రాజెక్ట్‌తో వేణు అనే కొత్త దర్శకుడు తెరకు పరిచయం కానున్నట్లు తెలుస్తోంది. నాయికగా '8 వసంతాలు' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ ఖరారైనట్లు సమాచారం. ఇది తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథగా ఉండనుందని.. హీరోగా 'మేం ఫేమస్' ఫేమ్ సుమంత్ ప్రభాస్ కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## రామ్ రాసిన పాట భాగ్యశ్రీ నోట



యువతలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక భాగ్యశ్రీ బోర్సే. రవితేజ 'మిస్టర్ బచ్చన్' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాలభామ రీసెంట్‌గా విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్' మూవీలో మెరిశారు. ప్రస్తుతం రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా'లో నటిస్తున్నారు. మహేశ్‌బాబు.పి దర్శకుడు. వచ్చే నెల 28న సినిమా విడుదల కానుంది.

ఇదిలావుంటే.. ఈ సినిమాకోసం హీరో రామ్ కవిగా మారారు. ఈ సినిమాలో ఆయన ఓ పాట స్వయంగా రాశారు. అనిరుధ్ ఆ పాటను స్వరపరిచారు. ఇప్పటికే ఆ పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది. యువతను కూడా ఆకట్టుకున్నది. విశేషమేంటంటే.. ఈ పాటను రీసెంట్‌గా భాగ్యశ్రీ బోర్సే స్వయంగా ఆలపించింది.

బ్యాగ్రౌండ్‌లో ఈ మెలోడీ ప్లే అవుతుంటే.. ఈ పాటలోని లిరిక్స్‌ని అందంగా ఆలపించారు భాగ్యశ్రీ బోర్సే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. రామ్, భాగ్యశ్రీ బోర్సే రిలేషన్‌లో ఉన్నట్టు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామ్ రాసిన పాటను భాగ్యశ్రీ పాడటం హాట్‌టాపిక్‌గా మారింది.

## నేను నిజంగా చాలా బాధపడ్డాను.. 'కూలీ'లో నటించడంపై రెబా మౌనిక ఇంట్రెస్టింగ్ కామెంట్స్



యంగ్ బ్యూటీ రెబా మోనికా జాఎఅందరికీ సుపరిచితమే. ఈ అమ్మడు 'జోకోబింటే స్వర్గరాజ్యం' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చింది. ఆ తర్వాత తమిళ, మలయాళ భాషల్లో నటించి మెప్పించింది. తెలుగేలో సామజవరగమన చిత్రంతో ప్రేక్షకులను అలరించింది. కానీ హిట్ అందుకోలేకపోయింది. దీంతో పెద్దగా అవకాశాలు రాకపోవడంతో కోలీవుడ్ చెక్కేసింది. ఇక ఇటీవ రెబా 'కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది. సూపర్ స్టార్ రజినీకాంత్, లోకేష్ కాంబోలో వచ్చిన ఈ చిత్రం ఆగస్టు 14 విడుదలై మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఓటీటీలో రాణిస్తోంది.

ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెబా మోనికా 'కూలీ'లో నటించడంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "ఆకాశవాణి వెబ్ సిరీస్‌కు కాస్ట్యూమ్ డిజైనర్‌గా ప్రవీణ్ వర్క్ చేశాడు. అతనే 'కూలీ'కి వర్క్ చేశాడు. మేము మంచి ఫ్రెండ్స్ కావడంతో అతను నాకు చెప్పాడు. దీంతో నేను నేను తలైవార్‌కు పెద్ద అభిమానిని నువ్వు లక్కీ ఆయనతో వర్క్ చేయబోతున్నావ్ అవకాశం ఉందో అడుగు అని చెప్పాను. నేను కచ్చితంగా చెప్తాను నీకు మంచి జరుగుతుందంటే తప్పకుండా చేస్తాను అన్నారు. కొద్ది రోజులపాటు ఎదురుచూడగా.. అప్పుడే లోకేష్ సర్ నుంచి నాకు కాల్ వచ్చింది. ఆఫీసుకి వచ్చి కలవమన్నారు.

నీకు ఈ పాత్ర ఇవ్వడం నేను గర్వంగా ఫీల్ అవుతున్నా. ఇది చిన్న క్యారెక్టర్ మాత్రమే అని అన్నారు. అయినప్పటికీ అది నాకు ఇవ్వండి సార్ మళ్లీ సూపర్ స్టార్‌తో నటించే అవకాశం వస్తుందో లేదో అన్నాను. చిన్న పాత్ర అని చెప్పడానికి నాకేం బాధగా లేదు. ఎందుకంటే నేనే నిర్ణయం తీసుకున్నాను. నేను నిజంగా బాధపడ్డాను, నిరాశ చెందాను. నేను ఇంకా చాలా అందించగలిగాను, కానీ కొన్నిసార్లు అనుకున్నట్లుగా పనులు జరగవు. అయినప్పటికీ, కూలీలో రజనీకాంత్ సర్‌తో కలిసి పనిచేసే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని" అని చెప్పుకొచ్చింది.

## 'సైయారా' విజయం.. ఆ విషయంలో బాధేసింది: అనుపమ్ ఖేర్

: చిన్న సినిమాగా విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది 'సైయారా' తాజాగా ఈ చిత్రం విజయంపై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ మాట్లాడారు. తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా 'సైయారా'తోపాటే విడుదలైందని అయితే ఆ చిత్రం కారణంగా తన సినిమా ఆదరణను సొంతం చేసుకోలేకపోయిందని అనుపమ్ బాధపడ్డారు.

"నేను తన్వి ది గ్రేట్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక ఏడాది స్క్రిప్ట్, ఒక సంవత్సరం సంగీతం కోసం వర్క్ చేశాను. యశ్ రాజ్ ఫిల్మ్స్ 'సైయారా'ను విడుదల చేసిన రోజే మా చిత్రాన్ని కూడా రిలీజ్ చేశాం. ఆ సినిమాకు వచ్చిన ఆదరణ ముందు 'తన్వి ది గ్రేట్' నిలవలేకపోయింది. దీంతో డిజాస్టర్ అయింది. నాతోపాటు మా టీమ్‌లో ఉన్న 200 మంది చాలా బాధపడ్డారు" అని అనుపమ్ వెల్లడించారు.

"తన్వి ది గ్రేట్' విడుదల కోసం మేం ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఆర్థికంగా ఇబ్బందులు రావడంతో నెల రోజులు వాయిదా వేశాం. భారీ బడ్జెట్ సినిమా కావడంతో ఖర్చుల కోసం ఎంతోమందిని సంప్రదించాను. నా స్నేహితులు ఆర్థికసాయం చేశారు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించాం, భారత రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ దీన్ని ప్రశంసించారు. కానీ, ప్రేక్షకులు మాత్రం ఆదరించలేదు. ప్రపంచం ఒక ప్రేమ కథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా'కు ఆదరణ సొంతమైంది. మన ఇండస్ట్రీలో ఉన్న పరిస్థితులు ఏంటంటే..




ఇక్కడ రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే.. ఆదరణ సొంతం చేసుకున్న చిత్రం కోసం మన సినిమా 400 థియేటర్‌లలో ప్రదర్శితమవుతున్నా కూడా నిర్మొహమాటంగా తీసేస్తారు" అని అనుపమ్ చెప్పారు.

## ఆ మూవీలో పూర్తిగా మేకప్ లేకుండా నటించా.. నా పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది: శ్రియా రెడ్డి



దిశ, సినిమా: పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సుజిత్ దర్శకత్వంలో వస్తున్న 'ఓజీ' )సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించారు. పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రియా రెడ్డి 'ఓజీ' చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా పాత్రలో భావోద్వేగాలతో పాటు శక్తి కలిసి చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది.

ముఖ్యంగా ఈ సినిమాలో నేను మేకప్ వేసుకోకుండా నటించాను. రియలిస్టిక్‌గా కనిపించాలని కోరుకోవడంతో నేను కూడా అంగీకరించాను. పవన్ కళ్యాణ్ గారు షూటింగ్‌లో ఎక్కువగా మాట్లాడరు. రాజకీయ పనులు పక్కనపెట్టి వస్తారు కాబట్టి నేను కూడా ఆయనతో మాట్లాడాలని ఇబ్బంది పెట్టకుండా నా పని నేను చేసుకున్నాను. సెట్‌లో మేము సినిమాకి సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించుకున్నాం. పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం మంచి అనుభవం చాలా సంతోషంగా ఉంది. తప్పకుండా 'ఓజీ' చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అందరిలో ఆమె పాత్రపై క్యూరియాసిటీ పెరిగిపోయింది.

## ఉంగరాల జుట్టు వెనుక ప్రేమ కథ

సినిమా: 'లవ్ అన్‌టాంగిల్డ్'
జానర్: రొమాంటిక్ కామెడీ
ప్లాట్‌ఫామ్: నెట్‌ఫ్లిక్స్ (తెలుగు, ఇంగ్లిషు)
సౌత్ కొరియన్ సినిమా


ప్రియుడికి అందంగా కనిపించాలనే ఉద్దేశంతో కొందరు అమ్మాయిలు ఏవేవో ప్రయోగాలు చేస్తుంటారు. అలాంటిదే మన సెరి అనే అమ్మాయి. దూరం నుంచి ప్రియుడ్ని చూసి మురిసిపోతూ..ఉంగరాల జుట్టుని సిల్కీగా అందంగా మార్చుకుని మరీ తన ప్రేమని వ్యక్తపరచాలనుకుంటుంది. దానికోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. అవన్నీ ఫలించి అతణ్ని దక్కించుకుందా? లేదా అనేది తెలియాలంటే 'లవ్ అన్‌టాంగిల్డ్' సినిమా చూడాలి.

కథాంశం: పార్క్ సెరి(షిన్ యున్ సూ) ప్రేమంటే విసుగు చెంది హైస్కూల్‌లో చేరాక ఎవ్వరిని ఇష్టపడకూడదని నిర్ణయించుకుంటుంది. అనుకోకుండా ఆమె స్కూల్‌లో కిమ్ హైయోన్(చా వూ మిన్)ని మాత్రం చూడగానే మళ్లీ ప్రేమలో పడిపోతుంది. అతడికి నచ్చినట్లుగా కనిపించాలనే ఉద్దేశంతో సెరి తాను ఇంకా అందంగా కనిపించాలని తన ఉంగరాల జుట్టుని సిల్కీగా మార్చుకోవాలనుకుంటుంది. అతడి గురించే ఆలోచిస్తూ ఓ రోజు సముద్రంలో ఈత కొడుతుండగా..అక్కడే ప్రాణాపాయ స్థితిలో ఉన్న హన్ యూన్ సియోక్(గాంగ్ మ్యుంగ్)ని కాపాడుతుంది. ఆ తర్వాత హాన్‌యూన్ వాళ్ల అమ్మ ఒక సెలూన్ నడుపుతుందని తెలుసుకున్న సెరి అతడితో స్నేహం చేస్తే ఫ్రీగా జుట్టు స్ట్రయిట్ చేపించుకోవచ్చని ప్లాన్ చేస్తుంది. అలా అతనితో స్నేహం చేస్తుంది కానీ హన్ యూన్ మాత్రం సెరిని రహస్యంగా ప్రేమిస్తాడు. అది ఆమెకు చెప్పడు. అంతేకాదు సెరి ఇష్టపడే వ్యక్తి కోసం తన వ్యక్తిత్వాన్ని మార్చుకోవడం హాన్‌యూన్‌కి నచ్చదు. మరి తను ఇష్టపడుతున్న అబ్బాయి కోసం జుట్టునే మార్చుకుని అందంగా ముస్తాబైన సెరి..నువ్వు నీలానే ఉండు అని చెప్పే హన్ యూన్‌ని ప్రేమించిందా? లేక హైయోన్‌ని ఇష్టపడిందా అనేది తెలుసు కోవాలంటే 'లవ్ అన్‌టాంగిల్డ్' చూడాల్సిందే. దర్శకుడు నామ్‌కూంగ్ సంగ్ తెరకెక్కించిన ఈ సినిమా టీనేజ్ ప్రేమ కథగా ప్రేక్షకులకు మంచి ఫీల్ గుడ్ అనుభూతినిస్తుంది. సెరి పాత్రలో షిన్ యున్ సూ కర్లీ హెయిర్ అమ్మాయిల మనోభావాల్ని స్పష్టంగా చూపించింది. ఇందులో సెరిని సర్‌ప్రైజ్ చేసే దృశ్యాలు.. ఆమె ఒకరిని ప్రేమిస్తుందని తెలియగానే సహాయం చేయడానికి స్నేహితులంతా పడే కష్టాలు సరదాగా సాగే సన్నివేశాలతో ప్రేక్షకుడికి వినోదాన్ని పంచేలా ఉంటాయి.



'లవ్ అన్‌టాంగిల్డ్'

## ఆ లేడీతో పబ్ లో రొమాన్స్... బేబీ మూవీ నటుడి లీలలు?



: టాలీవుడ్ ఇండస్ట్రీలో విరాజ్ అశ్విన్ ) గురించి తెలియని వారు ఉండరు. 2018లో ఇండస్ట్రీలోకి వచ్చిన విరాజ్ అశ్విన్... అనగనగా ఓ ప్రేమకథ సినిమాతో మెరిశాడు. ఆ తర్వాత 2023 లో వచ్చిన బేబీ సినిమాతో బాగా పాపులర్ అయ్యాడు. అప్పటి నుంచి అతని ఎవరు మర్చిపోవడం లేదు. మోసపోయిన ప్రేమికుడిలా... తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. అయితే అలాంటి బేబీ నటుడు విరాజ్ అశ్విన్.... తాజాగా ఓ అమ్మాయితో మెరిశాడు.

దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. మరాఠీ సోషల్ మీడియా స్టార్ యశ శ్రీ అనే యువతితో పబ్ లో కనిపించాడు విరాజ్. ఈ జంట హైదరాబాద్ లోని ఓ ప్రముఖ పబ్ కు వచ్చారు. నిన్న రాత్రంతా ఫుల్ ఎంజాయ్ చేసినట్లు సమాచారం. వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లు సమాచారం అందుతోంది.త్వరలోనే పెళ్లి పీటలు కూడా ఎక్కనున్నారట. అందుకే ఇప్పటికే చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారని సమాచారం అందుతోంది. ఇక ఈ పబ్ లో యశ శ్రీపై చేతులు వేస్తూ చాలా క్లోజ్ గా కనిపించాడు విరాజ్. దీంతో... ఈ ఇద్దరూ రిలేషన్ లో ఉన్నట్లు వీడియో చూసిన నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై విరాజ్ ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.



# పాక్ చేష్టలు పట్టించుకోం.. బ్యాటితోనే మా సమాధానం

: ఆసియా కప్ సూపర్-4లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. టీమ్‌ఇండియా ప్లేయర్లతో వాగ్వాదం చేయడమే కాకుండా.. హారిస్ రవూఫ్, షాహిబ్‌జాద ఫర్హాన్ హావభావాలు భారత్‌ను కించపరిచేలా ఉన్నాయి. మ్యాచ్‌లో విజయంతో వారికి సరైన గుణపాఠం చెప్పారంటూ టీమ్‌ఇండియాపై ప్రశంసల వర్షం కురిసింది. పాక్ ప్లేయర్ల చేష్టలపై భారత సహాయక కోచ్ రైన్ టెన్ దస్కతే స్పందించాడు. అలాంటి సమయంలోనూ హుందాగా వ్యవహరించిన సూర్య సేనను అభినందించాడు. తాము ఇలాంటి వాటిని పట్టించుకోమని, బ్యాట్‌తోనే సమాధానం ఇస్తామని వ్యాఖ్యానించాడు.

"ఆసియా కప్‌లో భారత్ - పాక్ మ్యాచ్ సందర్భంగా ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో నేను చెబుతా. ఇలాంటప్పుడు వారి ప్రవర్తనను నియంత్రించడం చాలా కష్టం. హారిస్ రవూఫ్ ఏం చేశాడో చూశా. అదేమీ మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు. నేను ఇంతకుముందు చెప్పినట్లు.. మా కుర్రాళ్లు వ్యవహరించిన తీరుపై గర్వంగా ఉన్నా. మైదానంలో కేవలం బ్యాట్‌తోనే సమాధానం ఇవ్వాలని అనుకున్నారు. అదే చేసి చూపించారు" అని దస్కతే వెల్లడించాడు.

ఫర్హాన్ ఇలా.. రవూఫ్ అలా

మూడో రోజుల కిందట జరిగిన మ్యాచ్‌లో పాక్ ( తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ షాహిబ్‌జాద ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేశాడు. కానీ, ఆ తర్వాత సంబరాలు చేసుకున్న తీరే విమర్శలకు దారితీసింది. 'గన్'ను కాలుస్తున్నట్లు ఫోజు ఇచ్చాడు. దీంతో అతడిపై భారత క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో కామెంట్లతో విరుచుకుపడ్డారు. 'మీ బుద్ధి పోనిచ్చుకోలేదు' అంటూ విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదానికి పాక్ ఊతమిస్తుందనే ఆరోపణలకు బలం చేకూరినట్లు అయిందని వ్యాఖ్యలు వినిపించాయి. ఇక పాక్ ఫీల్డింగ్ సమయంలో హారిస్ రవూఫ్‌కు బౌండరీ లైన్ వద్ద అభిమానుల నుంచి 'కోహ్లీ' నినాదాలు వినిపించాయి. వెంటనే రవూఫ్ యుద్ధ విమానాలు కూలినట్లు ప్రవర్తించాడు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌పై భారత్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే, తామే భారత్‌కు చెందిన ఆరు యుద్ధ విమానాలను ధ్వంసం చేశామని అప్పట్లో పాక్ ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేస్తూ 6-0 అంటూ రవూఫ్ ఇలాంటి చేష్టలు చేశాడు. ఇక భారత అభిమానులు ఊరుకుంటారా..? మీమ్స్, కామెంట్లతో గట్టి కౌంటర్ ఇచ్చారు. మళ్లీ భారత యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో రవూఫ్ మాటల యుద్ధానికి వెళ్లాడు. అయితే వారిద్దరూ బ్యాట్‌తోనే సమాధానం చెప్పేసరికి తోక ముడిచాడు.



# 'బుమ్రాకు నో రెస్ట్: టెస్టులూ ఆడేస్తాడు'

ఆసియా కప్ ( )లో భారత్ మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. తుది జట్టు విషయంలో మాత్రం అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఎందుకంటే పాక్‌తో గత మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ప్రభావం చూపించలేదు. అంతకు ముందు యూఏఈతో మ్యాచ్‌లో ఆడించకుండా విశ్రాంతి ఇచ్చిన మేనేజ్‌మెంట్ మరోసారి అలాంటి నిర్ణయమే తీసుకుంటుందా? అనేది అనుమానం. ఇంకా మిగిలిన రెండు మ్యాచుల్లో ఒక్కటి గెలిచినా టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుతుంది. అక్కడ మరోసారి పాక్ వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వరుసగా మ్యాచ్‌లు ఆడితే బుమ్రాపై ఒత్తిడి పడుతుంది. గత ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ అతడిని రెండు మ్యాచుల్లో ఆడించలేదు.

అయితే, ఆసియా కప్‌లోని మిగతా మ్యాచులకు, విండీస్‌తో టెస్టు సిరీస్‌లోనూ బుమ్రాను ఆడించడం ఖాయమని భారత సహాయక కోచ్ రైన్ టెన్ దస్కతే హింట్ ఇచ్చాడు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నాలుగు రోజులకే విండీస్‌తో టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.

"పాకిస్థాన్ - శ్రీలంక మ్యాచ్‌తో పాయింట్ల టేబుల్ ఎలా ఉంటుందో ఓ అంచనాకు వచ్చాం. అయితే, ఫైనల్‌కు క్వాలిఫికేషన్‌గా చివరి మ్యాచ్ కాకూడదని భావిస్తున్నాం. కాబట్టి, తుది జట్టు ఎంపికలో ఎవరికీ ఏ వెసులుబాటు లేదు. అలాగే బుమ్రాకూ విశ్రాంతి ఇవ్వబోం. వచ్చే వారంలో టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ విషయంలో సిద్ధంగానే ఉంటాం. అయితే, అత్యుత్తమ జట్టునే బరిలోకి దింపుతాం" అని దస్కతే

# పాక్ ప్లేయర్లది మళ్లీ అదే తీరు.. ఈసారి మహిళా క్రికెట్‌లో



పాకిస్థాన్ క్రికెటర్లను 'ఆరు' హావభావం వదలట్లేదు. ఆసియా కప్ ( సూపర్ -4లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హారిస్ రవూఫ్ '6-0' అని చూపించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. భారత యుద్ధ విమానాలను కూల్చేశామంటూ పాక్ పలికిన ప్రగల్భాలకు అనుకూలంగా రవూఫ్ చేసిన చేష్టలు పలు విమర్శలకు దారితీసింది. ఇప్పుడు అతడి బాటలో మరో క్రికెటర్ వచ్చారు. అయితే, ఈసారి పాకిస్థాన్ మహిళా జట్టు బౌలర్ కావడం గమనార్హం. ఆమె మాత్రం 'ఆరు' వికెట్ల ప్రదర్శన చేసినందుకు సంకేతంగా చూపించినా.. సోషల్ మీడియాలో మాత్రం కామెంట్లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇంతకీ ఆ ఉమెన్ క్రికెటర్ ఎవరు? ఏం సాధించిందో చూద్దాం. పాకిస్థాన్‌కు చెందిన నష్రా సంధు గత సోమవారం దక్షిణాఫ్రికాతో వన్డే మ్యాచ్ ఆడింది.

ఆ మ్యాచ్‌లో ఆమె ఆరు వికెట్ల ప్రదర్శన చేసింది. అందుకు సింబాలిక్‌గా '6' అని రెండు చేతులతో చూపించింది. ఆమె ముందు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఉంది. వన్డేల్లో వంద వికెట్ల మైలురాయిని చేరుకుంది. రెచ్చగొట్టేలా ఆమె ప్రవర్తించలేదని కొందరు కామెంట్ చేయగా.. ఇలాంటి సమయంలో చూపించాల్సిన అవసరం ఏంటనేది మరికొందరి ప్రశ్న. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను పాక్ కోల్పోవడం గమనార్హం. మూడు మ్యాచులు ఆడిన సంధు.. కేవలం ఆరు వికెట్లే తీసింది. అదీనూ సిరీస్‌లో నామమాత్రమైన ఆఖరి మ్యాచ్‌లో పడగొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 115 పరుగులకే కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ నాలుగు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది.

# కోహ్లీ ఆటను బయటి విషయాలు ప్రభావితం చేయవు: ఇషాంత్

విరాట్ కోహ్లీ బయట ఎంత సరదాగా ఉంటాడో.. ఒక్కసారి మైదానంలోకి వస్తే అంతా మారిపోతుంది. బ్యాటింగ్‌కు వస్తే పరుగులు చేయడమే అతడి లక్ష్యమవుతుంది. ఫీల్డింగ్‌కు వస్తే చిరుతలా కదులుతాడు. ఈ యాటిట్యూడ్‌ను చిన్నప్పటినుంచి కొనసాగించడం గమనార్హం. దిల్లీ తరపున కోహ్లీతో కలిసి ఆడిన ఇషాంత్ శర్మ వెల్లడించాడు. అతడి ఆటపై బయటి విషయాలు ప్రభావం చూపించవని వ్యాఖ్యానించాడు.

"నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టినప్పుడు ప్రతిఒక్కరూ దిగ్గజంగానే కనిపించారు. అందరి లోనూ వైబ్ ఉందని అనుకొనే వాడిని. కాస్త సీనియార్టీ వచ్చాక నాకు కేవలం విరాట్ మాత్రమే అలా కనిపించాడు. రంజీ ట్రోఫీ సమయంలో చాలా సవాళ్లను కోహ్లీ ఎదుర్కొన్నాడు. ఇప్పటికీ నాకు గుర్తుంది. విరాట్ తండ్రి ప్రేమ్ కోహ్లీ తుదిశ్వాస విడిచినప్పుడు.. చాలా బాధను దిగమింగి బ్యాటింగ్ చేశాడు. 'నేను ఇక్కడ ఉన్నా. నా పని పరుగులు చేయడం' అనే యాటిట్యూడ్‌తో ఉండే కోహ్లీని బయటి విషయాలు ప్రభావితం చేసేవి కావు. మైదానంలోకి అడుగుపెడితే పరుగులు చేయడం పైనే దృష్టిపెడతాడు. అతడి ఫోకస్ లేజర్ లైట్ కంటే ఎక్కువగా ఉంటుంది. అర్ధరాత్రి 2 లేదా 3 అయినా సరే.. మళ్లీ తర్వాత రోజు ఉదయాన్నే బ్యాటింగ్ చేసేస్తాడు. ఫిట్‌నెస్‌పై అతడికి ఉన్నంత ఏకాగ్రత మరొకరికి ఉండదు. ఫిట్‌గా ఉంటేనే చాలాకాలం పాటు ఆడగలనని అతడికి తెలుసు. ఫీల్డింగ్‌లోనూ చాలా మెరుగయ్యాడు. ఐపీఎల్‌లోతోపాటు ఐసీసీ టోర్నీల్లోనూ అది స్పష్టంగా కనిపిస్తుంది" అని ఇషాంత్ వెల్లడించాడు

పాక్‌కు వారి నుంచి ఒత్తిడి..

ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటతీరుపై ఇషాంత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. తమ ఫ్యాన్స్ నుంచే పాక్ జట్టుకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించాడు. "పాక్‌పై ఇప్పటికే చాలా ఒత్తిడి ఉంది. మనకంటే ఎక్కువ వారికే ఉంది. ఆసియా కప్‌లో మ్యాచులను ఒకసారి గమనిస్తే.. పాక్ ఫ్యాన్స్ గట్టిగా అరుస్తూ ఉంటారు. అలా ఆడాలి? ఇలా ఆడాలని చెబుతూ ఉంటారు. ఒక్కోసారి వారిపై జాలి కలుగుతుంది. ఇక భారత్‌తో పాక్‌కు మ్యాచ్ అంటే ఆ ఒత్తిడి మాటల్లో చెప్పలేం. ఒకప్పుడు వసీమ్ అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్, ముస్తాక్, అఫ్రిది.. ఇలా టాప్‌ప్లేయర్లు ఆ జట్టుకు ఆడారు. అప్పటితో పోలిస్తే టాలెంట్, దూకుడు వ ు ు ం ద ు ఇ వ ్ప టి




# అదేం లాజిక్.. పాక్‌పై ఐసీసీ చర్యలు తీసుకోవాల్సిందే: సునీల్ గావస్కర్

ఆసియా కప్‌లో పాకిస్థాన్ వ్యవహరిస్తోన్న తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర అసహనం వ్యక్తంచేశాడు. మ్యాచులకు ఆలస్యంగా రావడం, కచ్చితంగా హాజరుకావాల్సిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లను పక్కన పెట్టేయడంపై విమర్శలు గుప్పించాడు. భారత ప్లేయర్లు తమతో 'కరచాలనం' చేయకపోవడంపై నుంచి రిఫరీ మార్పు వరకూ పీసీబీ వరుసగా ఫిర్యాదులు చేస్తూనే ఉంది. ఐసీసీ, ఏసీసీ మాత్రం వాటిని పట్టించుకోలేదు.

అయినా సరే అదేపనిగా పీసీబీ ఐసీసీకి మెయిల్స్ చేయడంపై గావస్కర్ తీవ్రంగా స్పందించాడు. ఈ చర్యల వెనక ఉన్న లాజిక్ ఏంటో అర్థం కావడంలేదంటూ వ్యాఖ్యానించాడు. తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన బాధ్యతలు పక్కనపెట్టిన పాక్‌పై ఐసీసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

"కరచాలనం చేయాలని రూల్స్ బుక్‌లో ఎక్కడా లేదు. అయినా సరే పదేపదే దానిపైనే ఫిర్యాదులు చేస్తోంది. ఇతర క్రీడల్లోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. ఏ లాజిక్ ప్రకారం ఇలా చేస్తుందో కూడా అర్థం కావడం లేదు. ఐసీసీ కూడా పట్టించుకోకుండా మంచి పని చేసింది. అయితే, మ్యాచ్‌ల సమయంలో కచ్చితంగా మీడియా సమావేశాలకు ఆయా జట్ల నుంచి ఎవరో ఒకరు హాజరుకావాలి. కానీ, పాక్ మాత్రం కెప్టెన్, ప్లేయర్లు లేదా కనీసం కోచ్‌ను కూడా పంపించలేదు. ఇక్కడ తమాషా విషయం ఏంటంటే.. కచ్చితంగా చేయాల్సినవాటిని ఆ జట్టు పాటించడం లేదు. ఇక బాయ్‌కాట్ నినాదంతో యూఏఈతో మ్యాచ్‌కూ ఆలస్యంగా వచ్చింది. ఇలా చేసినందుకూ ఐసీసీ చర్యలు తీసుకోవాలి. మ్యాచ్ రిఫరీ తమకు క్షమాపణలు చెప్పారంటూ పాక్ కట్టుకథలు అల్లింది. మరోవైపు ఐసీసీ ) మాత్రం అలా జరగలేదని స్పష్టంచేసింది. ప్రతి విషయంలోనూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వ్యవహరించిన తీరు సరిగా లేదు" అని గావస్కర్

# భారత్‌కు ఎదురుందా?

దుబాయ్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అన్ని విభాగాల్లోనూ బలంగా కనిపిస్తోంది. టైటిల్ ఫేవరెట్‌గా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో మరో సమరానికి సిద్ధమైంది టీమ్‌ఇండియా. నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడించడం, సూపర్ ఫామ్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంటే మరో పంచ్ బలంగా విసరాలని సూర్యకుమార్ బృందం తహతహలాడుతోంది. మరోవైపు సూపర్ 4 తొలి గేమ్‌లో శ్రీలంకకు షాకిచ్చిన బంగ్లా.. ఆ ప్రదర్శనను పునరావృతం చేయాలని ఆశిస్తోంది. పాకిస్థాన్‌తో భారత్ ఆడిన రెండు మ్యాచ్‌లూ హోరాహోరీగా ఏమీ జరగలేదు. సూర్య బృందం పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కానీ ఆటగాళ్ల మాటల యుద్ధంతో ఆ సమరాలు తీవ్రతతో సాగాయి. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియా తిరుగులేని ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నా.. మ్యాచ్ తీవ్రతతో సాగడం ఖాయం. చాలా మంది బంగ్లా యువ అభిమానులు భారత్‌ను విరోధిగా భావించడం, షేక్ హసీనా పదవీచ్యుతురాలైన అనంతరం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బ తినడం ఇందుకు కారణాలు. ఈ ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగాల్సిన వైట్‌బాల్ సిరీస్‌ను బీసీసీఐ వాయిదా వేసింది కూడా. బలాబలాలు చూస్తే భారత్‌కు బంగ్లాదేశ్ ఏమాత్రం పోటీకాకున్నా.. ఈ పరిణామాలు మ్యాచ్‌ను ఆసక్తికరంగా మారుస్తున్నాయి. అయితే 2024 ఆరంభం నుంచి 32 టీ20ల్లో గెలిచి, కేవలం మూడు మాత్రమే ఓడిపోయిన టీమ్‌ఇండియాను నిలువరించడం బంగ్లాకు చాలా కష్టమైన పనే. అయితే పిచ్ మందకొడిగా ఉన్న నేపథ్యంలో జట్టులో కాస్త మెరుగైన స్పిన్నర్లున్న బంగ్లాదేశ్‌ను తీసిపారేయలేం.

జోరుమీదున్నారు..: వరుస విజయాలతో జోరుమీదున్న టీమ్‌ఇండియా ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది. సామర్థ్యానికి తగినట్లు ఆడితే మరో ఘనవిజయం ఖాయం. భారత్ బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ గొప్ప సానుకూలాంశం. భారీ షాట్లతో విరుచుకుపడుతున్న అతడు ఇప్పటికే 200పై స్ట్రైక్‌రేట్‌తో 173 పరుగులు చేసి టోర్నీ టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. గత మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై అతడు చెలరేగిన తీరు బంగ్లాకు పెద్ద హెచ్చరికే. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కూడా పాక్‌పై అదరగొట్టాడు. టోర్నీలో అతడి స్ట్రైక్‌రేట్ దాదాపు 158. ఆ తర్వాత తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, సంజు శాంసన్, దూబె, హార్దిక్‌లతో బ్యాటింగ్ లైనప్ దుర్భేద్యంగా కనిపిస్తోంది.




భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్లకు ఈ సిరీస్‌లో బ్యాటింగ్ చేసేందుకు పెద్దగా అవకాశాలు రాలేదు. స్లో పిచ్‌లపై మరింత ప్రభావవంతంగా బౌలింగ్ చేసే ఫాస్ట్‌బౌలర్ ముస్తాఫిజుర్ నుంచి వాళ్లకు పరీక్ష తప్పదు. శ్రీలంకపై అతడు 20 పరుగులే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. శాంసన్ మిడిల్ ఆర్డర్‌లో కుదురుకోవాలని భారత జట్టు మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. పాకిస్థాన్‌పై సాధికారికంగా ఆడలేకపోయిన అతడు.. 17 బంతుల్లో 13 పరుగులే చేశాడు. తుది జట్టులో భారత్ ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదు. పాక్‌పై ఆడిన జట్టే ఆడుతుంది.

# స్టాండింగ్ కమిటీలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు ఆమోదం




హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ సమావేశంలో 14 ఎజెండా అంశాలు,10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, మహ్మద్ సలీం, డా.ఆయేషా హుమేరా, బాత జబీన్, మహాలక్ష్మి రామన్ గౌడ్, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్పలు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, అలివేలు మంగతాయారు, సుభద్రాదేవి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, ఆర్ హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, సిఈ సహదేవ్ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

* **స్టాండింగ్ కమిటీ ఆమోదించిన ఎజెండా అంశాలు:**

1.అల్వాల్ సర్కిల్ లోని చిన్నరాయుని చెరువు నుండి దినకర్ నగర్ వరకు రూ.295.00 లక్షల అంచనా వ్యయంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు కమిటీ ఆమోదం.

2.జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో (గ్రౌండ్ ఫ్లోర్, దక్షిణ వైపు) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నడపటానికి M/s. స్నేహిత స్వయం సహాయక సంఘంతో (SHG) 3 సంవత్సరాల పాటు ఎంఓయూ కుదుర్చుకోవడానికి కమిటీ ఆమోదం.

3.కియోస్క్ నం.08 (కేబీఆర్ పార్క్, జూబ్లీహిల్స్) ఓపెన్ యాక్షన్ లో కేటాయించేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం.

4. 145 వార్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులకు ప్రస్తుతం ఉన్న మెడికల్ ఇన్సూరెన్స్ పొడిగింపును (ఒరియెంటల్ ఇన్సూరెన్స్ ద్వారా) ఫిబ్రవరి 2026 వరకు కొనసాగించడానికి ర్యాటిఫికేషన్. మొత్తం వ్యయం: రూ.33,53,705/లకు కమిటీ ఆమోదం.

5. హెచ్ సిటీ ప్రాజెక్ట్ లలో భాగంగా ఆర్.కే.పురం వద్ద ఆర్ఓబీ మరియు ఆర్యూబీ నిర్మాణానికి (45 మీ. రోడ్డు వెడల్పు) గానూ 52 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

6.యాకుత్‌పురలోని ఎస్.ఆర్.టి కాలనీలో లండన్ బ్రిడ్జి పునర్నిర్మాణం - వ్యయం రూ.295.00 లక్షలు - ఎన్ఎస్ఎస్ కన్సల్టెంట్ సేవల వినియోగానికి కమిటీ ఆమోదం.

7. మల్లేపల్లి (వార్డ్76) లో రూ. 485 లక్షల వ్యయంతో ఫుట్ బాల్ గ్రౌండ్ ఆధునికీకరణకు కమిటీ ఆమోదం.

8.మౌలాలి (వార్డ్ నం.04) లో జీహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయ భవనం 1వ అంతస్తులో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కమిటీ ఆమోదం.

9. సుబాష్ చంద్రబోస్ నగర్, ఆదిత్య నగర్ (మాదాపూర్) లో రూ. 280 లక్షల వ్యయంతో గ్రేవ్ యార్డుల అభివృద్ధి కి కమిటీ ఆమోదం.

10. శిల్పా హిల్స్ (ఎస్సీ శ్మశాన వాటిక), కృష్ణానగర్ (హిందూ శ్మశాన వాటిక) లను రూ.240.00 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు కమిటీ ఆమోదం.

11.స్ట్రీట్ లైట్స్ నిర్వహణ కోసం (3 నెలల పాటు) కొత్త టెండర్లు పిలవాలా లేదా ప్రస్తుత 17 మంది డిఐసీ విక్రేతలతో కాంట్రాక్ట్ పొడిగించాలా అనే నిర్ణయం.

12.ఎం/ఎస్. ఐబీఐ గ్రూప్ (I) Ltd. ఒప్పందాన్ని 19122025 వరకు ఒక త్రైమాసికం పొడిగించడానికి అనుమతి.

13.జిహెచ్ఎంసి ప్రకటన మాడ్యూల్ మార్పులు: * ట్రేడ్ బోర్డ్స్/ప్రకటన లైసెన్స్ జారీ అధికారాన్ని డిప్యూటీ కమిషనర్లకు అప్పగించడం, అప్పీల్ అధికారులుగా జోనల్ కమిషనర్లను నియమించడం, IT వింగ్ ద్వారా ప్రకటన మాడ్యూల్ సవరణలు చేయించడం.

14. నాగోల్ సరస్సు నుండి ఎస్ఎన్డిపి డ్రెయిన్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం (వార్డ్ నం.11, నాగోల్) - వ్యయం రూ.298.00 లక్షలు - అనుమతి.

**టేబుల్ ఐటమ్స్:**

టేబుల్ ఐటెం నం. 01: స్టాండింగ్ కమిటీ, జీహెచ్ఎంసీ ముందు క్రింది విషయాలపై అవసరమైన ఆదేశాల కోసం ప్రతిపాదన సమర్పించబడింది:

(a) జీహెచ్ఎంసీ పరిమితులలోని అన్ని రిటైల్ మాంసం & బీఫ్ దుకాణాలు మరియు గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలను ప్రతి సంవత్సరం జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రత్యేక సందర్భాల్లో మూసివేయడానికి, జీహెచ్ఎంసీ చట్టం, 1955 లోని సెక్షన్ 533(b) కింద కమిషనర్‌కు ఇవ్వబడిన అధికారాల ప్రకారం ఆదేశాలు జారీ చేయడం.

(b) ప్రతి సంవత్సరం భవిష్యత్తులో కూడా, కమిషనర్, జీహెచ్ఎంసీ అవసరమని భావించే రోజుల్లో మాంసం, బీఫ్ దుకాణాలు మరియు గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలను మూసివేయడానికి ఆదేశాలు జారీ చేసే అధికారం జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఇవ్వడం.

టేబుల్ ఐటెం నం. 02: "సీసీ రోడ్డు నిర్మాణం - H.No.193354/19 వద్ద శ్రీ సాయి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, పి.నో:12 నుండి H.No.19 3354/13/A వరకు శివ సాయి నగర్, డిఏకే బస్తీ, గాంధీ విగ్రహం ఎదురుగా, పి.నో:52 నుండి కుషలుడు వార్డు కార్యాలయం (విఎన్ రెడ్డి ఇల్లు) వరకు, బాబా నగర్, వార్డు నం.61, కిషన్‌బాగ్ సర్కిల్ 12, జీహెచ్ఎంసీ మరియు బాబా నగర్‌లోని H.No.193267/52/2 (నియాజ్) నుండి H.No.193267/52/1 (సుభాన్) వరకు, అలాగే H.No.193267/50 నుండి సోనియా గాంధీ నగర్ అసోసియేషన్, తరువాత శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ ఇల్లు పి.No.21 వరకు, అలాగే నెహ్రూ నగర్‌లో H.No.192215/4 నుండి శ్రీకృష్ణ నగర్ H.No.192215/3 (సత్యవతి బాయి ఇల్లు) వరకు - వార్డు నం.3, చార్మినార్ సర్కిల్9, జిహెచ్ఎంసిలో, అంచనా వ్యయం రూ.313.00 లక్షలు - కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదం కోరబడింది."

టేబుల్ ఐటెం నం. 03: "స్టార్మ్ వాటర్ డ్రెయిన్ (ఆర్సీసీ బాక్స్ డ్రెయిన్) నిర్మాణం - సాయి నగర్ ఆర్చ్ నుండి టి.ఐ.ఎఫ్.ఆర్ కాంపౌండ్ వాల్ కల్వర్ట్ వరకు, వార్డు నం.3లోని కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1, రోడ్డు నం.2, కాప్రా సర్కిల్, చర్లపల్లి లో రూ.285.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించేందుకు కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదం కోరబడింది.

టేబుల్ ఐటెం నం. 04: సీసీ రోడ్డు నిర్మాణం - అల్వాల్ సర్కిల్ వార్డు నం.133లో హై టెన్షన్ లైన్ మార్గంలో వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్ క్లేవ్ వరకు 202526 ఆర్థిక సంవత్సర నిధులు రూ.450.00 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మణానికి టెండర్లు పిలిచేందుకు అనుమతి.

టేబుల్ ఐటెం నం. 05: కాప్రా సర్కిల్ వార్డు నం. 2 లో భవాని నగర్ నుండి బావి బజార్ నాలా మీదుగా ఇ.టి.డి.సి నార్త్ కమలా నగర్ నాలా వరకు రూ.395.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న "ఆర్సీసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదం కోరబడింది."

టేబుల్ ఐటెం నం. 06: లోయర్ ట్యాంక్ బండ్ నుండి సెక్రటేరియట్ వరకు కనెక్ట్ చేసే ఫ్లైఓవర్ కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం - కార్పొరేషన్‌కు సిఫార్సు - ఆమోదం కోరబడింది.

టేబుల్ ఐటెం నం. 07: మల్కాజిగిరి సర్కిల్, డివిజన్ 136లో ఆర్‌కే పురం ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ జోన్ ఆపరేషన్ మరియు నిర్వహణ బాధ్యతలను అనుభవజ్ఞులైన ఏజెన్సీకి అప్పగించేందుకు - ఆమోదం కోరబడింది.

టేబుల్ ఐటెం నం. 08: మూసాపేటలోని కేపీహెచ్బీ మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వివిధ స్పోర్ట్స్ కార్యకాలపాలకు యూజర్ చార్జీలు ఫిక్స్ చేయడం కోసం ఆమోదం కొరకు సమర్పణ.

టేబుల్ ఐటెం నం. 09: బండ్లగూడ మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకానికి అనుమతి కోరబడింది.

టేబుల్ ఐటెం నం. 10: జీహెచ్ఎంసీ అవుట్‌సోర్సింగ్/ స్వయం సహాయక సంఘాల వర్కర్ల జీత ఖాతాలను ప్రైవేట్ బ్యాంకులో ప్రారంభించడానికి ప్రతిపాదన" - స్టాండింగ్ కమిటీ ముందు సమర్పించబడింది. క్రింది అంశాలపై ఆమోదం కోరబడింది. తద్వారా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మరియు టెర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లబ్ధి కలిగేలా చూడటం.




## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగుల ధర్నా


* **దిల్ సుఖ్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద రోడ్డుపై బైఠాయించిన నిరుద్యోగులు**

ఎల్బీనగర్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ నాయకులు బుధవారం దిల్ సుఖ్ నగర్ ప్రధాన రహదారిపై మెట్రోస్టేషన్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. నిరుద్యోగుల ధర్నాతో దిల్ సుఖ్ నగర్ లో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు నచ్చజెప్పి అక్కడి నుండి పంపించేశారు.2024 అక్టోబర్ నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విధంగా విద్యుత్ సంస్థలో ఎఈ, ఎస్ఈ, జెఎల్ఎం పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు. జివో నెం 108 స్థానంలో కొత్త జీవోను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల కల్పన, ప్రభుత్వ జాబ్ క్యాలెండర్, గ్రూప్ 1 లో జరిగిన అవకతవకలు ప్రభుత్వ వైఫల్యం కారణంగా గత సంవత్సరం కాలంగా నష్టపోతున్న విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగ జేఏసీ నాయకుడు అశోక్ కుమార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి) డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లతో కలిసి సికింద్రాబాద్ బతుకమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని స్వయంసహాయక సంఘాల (ఎస్ హెచ్జీ) సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు ఆకర్షణీయంగా కనిపించాయి. సాంప్రదాయ గీతాలు, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం కళకళలాడింది. విజేతలకు ప్రోత్సాహక బహుమతులుగా 1వ, 2వ, 3వ స్థానాల్లో నిలిచిన బతుకమ్మలకు డిప్యూటీ మేయర్ స్వయంగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఈ ఉత్సవాల ద్వారా మహిళల ఐక్యత, సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక వారసత్వం తరతరాలకు చేరవేయబడతాయి. ప్రభుత్వం మద్దతుతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం. మహిళల ప్రతిభను వెలికితీసే వేదికలుగా కూడా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి సర్కిల్ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, డీపీవో శ్రీనాథ్, అధికారులు, మహిళలు, పిల్లలు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి

బడంగ్ పేట్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని మామిడి పల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన కళ్యాణ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కల్లెం నరేష్‌గౌడ్, మంకాల భాస్కర్, కుమ్మరి చెన్నయ్య, ఇసంపల్లి రాజు, అదిల్ల రజినీకాంత్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు.. తిరుమలలో వైభవంగా ధ్వజారోహణం

తిరుమల, సెప్టెంబర్ 24 (భారత శక్తి): : అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. ఇవాళ సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది.





# భగ్గుమన్న లద్దాఖ్..రాష్ట్రహోదా కోసం ఆందోళనలు..

లద్దాఖ్, సెప్టెంబర్ 24 : లద్దాఖ్‌లో ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న శాంతియుత ఆందోళనలు హింసాత్మక రూపం దాల్చాయి. ఈ రోజు లెహ్ పట్టణంలో నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య జరిగిన తీవ్ర ఘర్షణల్లో నలుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలన్న డిమాండ్లతో ఆందోళనకారులు ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వందలాది మంది వీధుల్లోకి వచ్చి నిరసన చేపట్టగా, అది కాస్తా హింసకు దారితీసింది. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణకు దిగడమే కాకుండా, స్థానిక బీజేపీ కార్యాలయంపైనా, పోలీసు వాహనంతో సహా పలు వాహనాలపైనా దాడికి పాల్పడినట్లు సమాచారం. లద్దాఖ్ హోదా ఉద్యమంలో హింస చెలరేగడం ఇదే తొలిసారి. అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వంతో లద్దాఖ్ ప్రతినిధులు చర్చలు జరపాల్సి ఉండగా, ఈ హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇదే డిమాండ్లతో ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ గత రెండు వారాలుగా నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. 2019లో జమ్మూకశ్మీర్ నుంచి విడదీసి లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత, అక్కడి ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. తమ భూమి, సంస్కృతి, వనరులకు రక్షణ లేకుండా పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బౌద్ధులు అధికంగా ఉండే లెహ్, ముస్లింలు అధికంగా ఉండే కార్గిల్ ప్రాంతాలకు చెందిన రాజకీయ, మతపరమైన బృందాలు కలిసికట్టుగా పోరాటం చేస్తున్నాయి. ఈ డిమాండ్లపై కేంద్రంతో పలు దఫాలు చర్చలు జరిగినా అవి విఫలమయ్యాయి. ఈ ఏడాది మార్చిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశం కూడా అర్ధాంతరంగా ముగిసింది. లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసి తప్పు చేశామని, రాష్ట్ర హోదా డిమాండ్‌ను తిరస్కరించారని హోంమంత్రి తమతో అన్నట్లుగా సమావేశంలో పాల్గొన్న ఒక నాయకుడు ఆరోపించారు. తాజా హింసాత్మక ఘటనలతో లద్దాఖ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# టీజీఎస్ఆర్టీసీలో ఏఐ సేవలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తోంది.. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఏఐని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వినియోగంలోకి తీసుకువచ్చింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్యస్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ప్రధాన ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఇవాళ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్పీ అనే సంస్థ ఆర్టీసీకి తోడ్పాటు అందిస్తున్నదని. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా సహకరిస్తోందని పేర్కొంది. రోజు, తిథి, పండుగలు, వారాల్లో ఏఐ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు చేసేలా ప్లాన్ చేస్తున్నది. ఆర్టీసీలో ఏఐ ప్రాజెక్టుకు అమలు తీరుపై ఇటీవలే సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకరు ఏఐ సంస్థ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన విషయం తెలిసిందే. ఈ ఏఐ ప్రాజెక్ట్ అమలుకు సమిష్టిగా పనిచేసి సంస్థ మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు.

# ఏపీకి ఉపరాష్ట్రపతి.. ఘన స్వాగతం పలికిన సీఎం, గవర్నర్

**విజయవాడ, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఏపీ పర్యటనకు విచ్చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన బుధవారం విజయవాడలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ



మంత్రి నారా లోకేశ్ కూడా ఉన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముందుగా ఆయన విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆ తర్వాత పున్నమిఘాట్ వద్ద జరగనున్న 'విజయవాడ ఉత్సవ్' వేడుకలకు ఆయన హాజరవుతారు.

# తెలంగాణలో ఈ నెల 30 వరకు వర్షా లు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 30 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం రాగల 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారనుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది.దీని ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# దిగ్గజ అంపైర్ డికీ బర్డ్ కన్నుమూత



- **నిన్న రాత్రి తన నివాసంలో తుది శ్వాస విడిచిన డికీ బర్డ్**
- **మరణవార్తను అధికారికంగా ధ్రువీకరించిన యార్క్‌షైర్ కౌంటీ క్లబ్**
- **66 టెస్టులు, 69 వన్డేలకు అంపైర్‌గా సేవలు**

**ఇంగ్లండ్, సెప్టెంబర్ 24 :** క్రికెట్ ప్రపంచంలో సుపరిచితమైన పేరు, దిగ్గజ అంపైర్ హెరాల్డ్ డికీ బర్డ్ (92) కన్నుమూశారు. మంగళవారం రాత్రి తన నివాసంలో ఆయన తుది శ్వాస విడిచినట్లు యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ ఒక ప్రకటనలో ధృవీకరించింది. 70ల నుంచి 90ల మధ్య కాలంలో క్రికెట్‌ను వీక్షించిన వారికి డికీ బర్డ్ పేరు ప్రత్యేకంగా పరిచయం చేయనవసరం లేదు. తనదైన శైలితో, కచ్చితమైన నిర్ణయాలతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. 1973 నుంచి 1996 వరకు సుదీర్ఘ కాలం పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో సేవలందించిన ఆయన, మొత్తం 66 టెస్టులు, 69 వన్డే మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించారు. 1996లో లార్డ్స్ మైదానంలో జరిగిన టెస్ట్ మ్యాచ్ ఆయన కెరీర్‌లో చివరిది.

# ప్రధాని మోదీకి ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరింపు..

**ఢిల్లీ, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** స్వాతంత్ర్య దినోత్సవాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఎగరేయకుండా అడ్డుకుంటే ఏకంగా రూ. 11 కోట్ల రివార్డు ఇస్తామంటూ బహిరంగంగా ప్రకటించిన ఖలిస్థానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూన్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేసు నమోదు చేసింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న పన్నూన్‌తో పాటు, అతను నడుపుతున్న 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్జే) సంస్థను కూడా ఈ కేసులో చేర్చారు.ఆగస్టు 10న పాకిస్థాన్‌లోని లాహోర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పన్నూన్ ఈ వివాదాస్పద ప్రకటన చేశాడు. అమెరికా నుంచి వీడియో లింక్ ద్వారా మాట్లాడుతూ భారత్‌పై తీవ్ర స్థాయిలో విషం కక్కాడు. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుకొని ఖలిస్థాన్ ఏర్పాటు చేస్తామంటూ ఓ మ్యాప్‌ను కూడా విడుదల చేశాడు. అతని ప్రసంగం భారత సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసేలా, సిక్కులలో భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టేలా ఉందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పన్నూన్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన భారత ప్రభుత్వం, ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను దేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన ఎన్ఐఏకు అప్పగించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 61(2) (క్రిమినల్ కుట్ర), చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ నేరం తీవ్రత, దాని వెనుక ఉన్న జాతీయ, అంతర్జాతీయ సంబంధాలు, బృహత్తర కుట్రను ఛేదించాల్సిన అవసరం ఉన్నందున ఎన్ఐఏ దర్యాప్తు తప్పనిసరి అని హోం శాఖ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంతేకాకుండా, భారత్‌పై పోరాడేందుకు ఓ 'అమరవీరుల బృందాన్ని' ఏర్పాటు చేసినట్లు ఎస్ఎఫ్జే ప్రకటించిందని కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు.

# జలదిగ్బంధంలోనే ఏడుపాయల వనదుర్గ ఆలయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** మెదక్ జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరగడంతో, వనదుర్గ ఆనకట్ట నుండి 59,805 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీని కారణంగా అర్చకులు గర్భగుడిని తాత్కాలికంగా మూసివేసి, రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ఏడుపాయల వనదుర్గ ఆలయం జలదిగ్బంధంలో కొనసాగుతోంది.

# నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌ను వదిలి వెళ్లాలి!

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి):** నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌ను వీడి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రచారం చేయాలని ఆయన సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుస్తుందనే నమ్మకం తనకు ఉందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పడటం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యకర్తగా 40 ఏళ్లుగా బీజేపీలో కొనసాగినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీ కృషి వల్లే తెలంగాణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ మాటలతో పదేళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితిలో లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. కేవలం 600 గ్రూప్ 1 పోస్టులను కూడా భర్తీ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. జీఎస్టీ తగ్గింపును దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని, దీనివల్ల అన్ని సామాజిక వర్గాల ప్రజలు లబ్ధి పొందుతారని రామచందర్ రావు అన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ముగిసేలోపు రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.



## ఎక్కడ చెత్త అక్కడే...
# ఎటూ చూసినా కుప్పలే

ఎల్బీనగర్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): పేరుకు మాత్రమే స్వచ్ఛ హైదరాబాద్ చెబుతూ నిర్వహణలో మాత్రం శూన్యహస్తం చూపిస్తున్నారు జిహెచ్ఎంసి అధికారులు. సరూర్ నగర్ సర్కిల్ 5 లో ఐదు డివిజన్లు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా సరూర్ నగర్ డివిజన్ లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారయింది. దోమలు ఈగలు వాలుతున్నాయి..తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లోని హెచ్ఎండిఏ పార్క్ పక్కన చెత్త కుప్పలు తెప్పలుగా ఉన్నా సర్కిల్ 5 శానిటేషన్ డీఈ చందన పర్యవేక్షణ లోపం వలన సిబ్బంది శుభ్రం చేయడం లేదు. ఇదే కాలనీలో వైశ్య బ్యాంక్ అపార్ట్ మెంట్ వద్ద సైతం చెత్త డంపింగ్ ఉంది. బాదం అపార్ట్ మెంట్ వద్ద కూడా ఇదే పరిస్థితి. పారిశుధ్య నిర్వహణపై చొరవ చూపి మా ఇబ్బందులు తొలగించాలని హుడా కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

# డీసీసీల నియామకానికి 22 మంది పరిశీలకులు..

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి) : తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 22 మంది పరిశీలకులను నియమించిన తర్వాత వారితో పార్టీ పెద్దలు గురువారం ఢిల్లీలో సమావేశం కానున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. కాంగ్రెస్ పెద్దలు.. ఈ 22 మందికి డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై దిశానిర్దేశం చేయనున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి. డీసీసీల నియామకాలకు సంబంధించి సంస్థాగత నిర్మాణ అంశాలను పరిశీలకులకు ఏఐసీసీ పెద్దలు వివరిస్తారు. దసరా పండుగ తర్వాత అక్టోబర్ 4 నుంచి క్షేత్ర స్థాయి పరిశీలనకు ఏఐసీసీ పరిశీలకులు రాష్ట్రానికి రానున్నారు. దాదాపు 10 రోజుల పాటు జిల్లాల్లో పర్యటనలు చేసి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తరువాత డీసీసీ అధ్యక్షుల నియామకాల కోసం సమర్ధవంతమైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సిఫారసు చేస్తారని పీసీసీ వర్గాలు వెల్లడించాయి.



# మహాద్భుతంగా సాగుతున్న మత్తు రాజకీయాలు..

ఒక విచిత్రమైన పరిస్థితి ఇప్పుడు దేశవ్యాప్తంగా నెలకొని ఉంది.. మత్తు పదార్థాలు సేవించడం, ఆస్వాదించడం ఆరోగ్యానికి హానికరం అన్నవిషయం అందరికీ తెలుసు.. కానీ మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని ముద్రించి మద్యం వ్యాపారం చేయవచ్చు.. ఇది చట్టవిరుద్ధం కాదు.. అలాగే ధూమపానం అనారోగ్యం క్యాన్సర్ కారకం అని చూపించి సిగరెట్ల వ్యాపారం చేయవచ్చు ఇది కూడా న్యాయమే.. అలాగే భగవద్గీత మీద ప్రమాణం చేసి న్యాయస్థానాల్లో అబద్దపు సాక్షాలు చెప్పవచ్చు.. ఇదే న్యాయం..? ఇవేం చట్టాలు..? పైగా కోట్లరూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు మందు తాగవద్దు, పొగతాగవద్దు అని.. అసలు అలాంటి వాటిని నిషేధిస్తే సరిపోతుంది కదా..? అది మాత్రం చేయరు.. వాటిమీద వచ్చే ఆదాయం కావాలి.. దాంతో ప్రభుత్వాలు నడపాలి.. అసలు ఇదేమి దౌర్భాగ్యం..? అడ్డగోలుగా కమిషన్లు, లంచాలు తీసుకోవడం అధికారులు, రాజకీయనాయకులు మానేస్తే ఇలాంటి దౌర్భాగ్యపు ఆదాయం అవసరం ఉండదు కదా..? మత్తుకు బానిసలై ఆరోగ్యాలు చెడగొట్టుకుంటే బాగుచేసుకోవడానికి లక్షలు ఖర్చుపెడతారు.. అదొక ఆదాయం.. ఎందుకంటే కార్పొరేట్ వైద్య సంస్థలన్నీ రాజకీయ నాయకులకు చెందినవే.. ఇది జగమెరిగిన సత్యం.. అందుకే ప్రభుత్వ విద్య రంగాన్ని అటకెక్కించారు.. అసలు వీళ్లకు ప్రజల బాగోగులు అవసరం లేదు.. వారువేసే ఓట్లు కావాలి.. తద్వారా అధికారం కావాలి.. ఆపై అక్రమార్జన కావాలి.. వీరికి భయం లేదు.. ఎందుకంటే చచ్చేవాళ్లు చస్తున్నా.. పుట్టేవాళ్ళు పుడుతూనే వుంటారు.. పెరుగుతూనే ఉంటారు.. ఓటర్లుగా మారుతూనే ఉంటారు.. ఇది భారతదేశం.. ఖర్మ భూమి.. మేరా భారత్ మహాన్..







(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్, 24 (భారత శక్తి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు మద్యం వ్యాపారం అనే అంశం ఎప్పుడూ ప్రభుత్వాల చుట్టూ తిరుగుతూనే ఉంది. కానీ గత దశాబ్దంలో ఈ వ్యాపారం ఒక సాధారణ వాణిజ్యం నుంచి అక్రమ మాఫియా స్థాయికి ఎదిగింది. నిబంధనలు ఉన్నా, చట్టాలు ఉన్నా, కోర్టుల తీర్పులు ఉన్నా... ఈ వ్యవస్థ వాటిని తుంగలో తొక్కి దూసుకుపోతోంది. ప్రజల ఆరోగ్యం, సామాజిక శాంతి, కుటుంబాల భవిష్యత్తు అన్నీ పక్కనపెట్టి మద్యం వ్యాపారం ఇప్పుడు రాజకీయాల అండతో అప్రతిహతంగా కొనసాగుతోంది.




*** కోర్టు తీర్పులు గాలిలో కలిసిన వ్యవస్థలో ఉన్నాం మనం :**

సుప్రీం కోర్టు, హైకోర్టులు ఎన్నోసార్లు మద్యం దుకాణాల నియంత్రణపై స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి. పాఠశాలలు, దేవాలయాలు, నివాస ప్రాంతాలకు 100 మీటర్ల దూరంలో మద్యం షాపులు ఉండకూడదనే నియమం ఇప్పటికీ అమలులో ఉంది. రాత్రి 10 గంటల తర్వాత విక్రయాలు నిషేధం. బార్‌ల లైసెన్సులు నిర్దిష్ట అర్హతల ప్రకారం మాత్రమే ఇవ్వాలని చట్టం చెబుతోంది.



కానీ వాస్తవం ఏమిటి? కోర్టు ఆదేశాలకూ లెక్క లేకుండా మద్యం దుకాణాలు పాఠశాలల పక్కన, ఆలయాల గుమ్మం వద్ద, బస్తీల మధ్యలో నడుస్తున్నాయి. రాత్రి 12 గంటలు దాటినా షట్టర్లు మూయడం లేదు. లైసెన్సు లేకుండా "ఫ్రెండ్‌షిప్ బార్లు", "రెస్టారెంట్ లిక్కర్ పాయింట్లు" పేర్లతో మద్యం స్వేచ్ఛగా విక్రయమవుతోంది. దీనికి తోడు పర్మిట్ రూముల మాట సరే సరి..

*** దోపిడీ కేంద్రంగా మారిపోయిన ఎక్సైజ్ శాఖ, వీరితో అంతగాగుతున్న అధికారులు, పోలీసులు :**

ఎక్సైజ్ శాఖ అసలు ఉద్దేశం చట్టం అమలు చేయడం, మద్యం విక్రయాన్ని నియంత్రించడం. కానీ తెలంగాణలో ఇది పూర్తిగా కమీషన్ కేంద్రంగా మారిపోయింది. షాపులు లైసెన్సు పొందడంలో కోట్ల రూపాయల లంచాలు, ఇక రెన్యూవల్ కోసం నెల నెలా ఇతరత్రా హామీలు, పోలీసులకు సరికొత్తగా "సైలెన్స్ ఫీ" అని కొత్తగా..

దారుణం ఏమిటంటే ఇవన్నీ ఇప్పుడు మామూలు పద్ధతులు అయ్యాయి.

ఒక చిన్న షాపు లైసెన్సు కూడా ఇప్పుడు 2-3 కోట్లు లంచం లేకుండా దొరకదు. లైసెన్సు ఇచ్చే ముందు జరిగే 'టెండర్ ప్రక్రియ' కూడా రాజకీయనాయకులకు సంబంధించిన వారికి అనుకూలంగా నడుస్తోంది. ఫలితంగా అర్హతలేని వ్యాపారులు కూడా షాపుల యజమానులుగా మారిపోతున్నారు. నిజంగా నిజాయితీగా వ్యాపారం చేయాలనుకునేవారు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు..

*** పోలీసులు కాదు మాఫియాకి రక్షకులు :**

చట్టపరంగా మద్యం షాపుల అక్రమ కార్యకలాపాలపై పర్యవేక్షణ పోలీసుల బాధ్యత. కానీ వారే ఇప్పుడు మాఫియా రక్షకులుగా మారిపోయారు. రాత్రి వేళల్లో విక్రయాలు, మైనర్లకు మద్యం విక్రయం, నకిలీ సీసాలు, బ్లాక్ మార్కెట్.. ఒక్కటేమిటి ఎన్నెన్నో అక్రమాలు.. ఇవన్నీ పోలీసుల, ఎక్సయిజ్ శాఖ వారి అనుమతితోనే జరుగుతున్నాయి. ఎందుకంటే వారికి లక్షల్లో లంచాలు అందుతున్నాయి..

అదీ కాకుండా మద్యం వ్యాపారులు రాజకీయ నాయకులతో కలిసి ఉన్నప్పుడు వారిపై ఏ కేసు నమోదుకావడం లేదు. ఎవరైనా జర్నలిస్టు లేదా సామాజిక కార్యకర్త ఫిర్యాదు చేస్తే మాత్రం వారికి నరకం చూపిస్తారు.. వారిని వేధింపులకు గురిచేస్తారు.

*** టీఆర్ఎస్ హయాంలో కొండంత అవినీతి**

**ఇప్పుడు కాంగ్రెస్ దానిని కాపాడుతోంది :**

మద్యం వ్యాపారంలో అవినీతి కొత్తది కాదు కానీ టీఆర్ఎస్ పాలనలో అది కొండంతగా పెరిగింది. షాపుల సంఖ్యను కృత్రిమంగా పెంచడం, దూర నియమాలను ఎత్తేయడం, లైసెన్సుల కేటాయింపులో రాజకీయ ప్రాధాన్యం ఇవ్వడం..ఇవన్నీసర్వ సాధారణమయ్యాయి. రాష్ట్ర ఆదాయం పెరిగిందనే పేరుతో ప్రభుత్వం మద్యం ఆదాయంపైనే ఆధారపడింది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వ్యవస్థను సరిచేయాల్సింది పోయి, అదే విధంగా కొనసాగిస్తోంది. పాత మాఫియా నెట్‌వర్క్ అలాగే కొనసాగుతూనే ఉంది. పేర్లు మారినా వ్యాపారం పాత పద్ధతిలోనే నడుస్తోంది.

*** అమాయక ప్రజలపై తీవ్ర దుష్ప్రభావం :**

ఈ విచ్చలవిడిగా సాగుతున్న మద్యం వ్యాపారం చివరికి మోయాల్సిన భారం సామాన్య ప్రజలపైనే పడుతోంది.. కుటుంబాల ఆర్థిక స్థితి కూలిపోతోంది. మద్యం వ్యసనం వల్ల గృహ హింస కేసులు పెరుగుతున్నాయి. ఆరోగ్య సమస్యలు భయంకర స్థాయిలో పెరుగుతున్నాయి.

యువత మత్తు వ్యసనంలో పడిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యల వెనుక కూడా మద్యం వ్యసనం ఒక కారణంగా మారింది. దురదృష్టం ఏమిటంటే ప్రజల ఆరోగ్యం, భద్రత కాపాడాల్సిన ప్రభుత్వం ఈ వ్యాపారానికి దాసోహం అయిపోవడం అత్యంత బాధాకరం.

*** మార్పు రావాలంటే కేవలం చట్టాలు చేస్తే సరిపోదు :**

**న్యాయమైన సంకల్పం కూడా అవసరం**

మద్యం మాఫియాను అడ్డుకోవాలంటే చట్టాలకంటే ముందుగా రాజకీయ సంకల్పం అవసరం. లైసెన్సుల కేటాయింపులో పూర్తిగా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. కోర్టు తీర్పులను కఠినంగా అమలు చేయాలి. అక్రమ షాపులను వెంటనే మూసివేయాలి.

మైనర్లకు విక్రయంపై జీరో టోలరెన్స్ విధానం ఉండాలి. ఎక్సైజ్ శాఖ, పోలీసులు, రాజకీయ నాయకుల మధ్య ఉన్న మైత్రిని విచ్ఛిన్నం చేయాలి. ప్రభుత్వం వసూలు చేసే పన్ను కోసం ప్రజల జీవితాలు పణంగా పెట్టే విధానం ప్రజాస్వామ్యంలో కూకటివేళ్లతో సహా పెకలించి వేయాలి..




చివరగా చెప్పుకునేది ఏమిటంటే.. తెలంగాణలో మద్యం వ్యాపారం ఇప్పుడు వాణిజ్యం కాదు.. అది ఒక రాజకీయ మాఫియా వ్యవస్థ. చట్టాలు కేవలం కాగితాల మీదే ఉన్నాయి. కోర్టు తీర్పులు పుస్తకాలలోనే మిగిలాయి. అధికారుల బాధ్యతలు కమిషన్ ప్రక్రియలో కరిగిపోయాయి. ప్రజల జీవితం, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ మత్తులో మునిగిపోయాయి.

ఈ వ్యవస్థను చెరిపేసేది ఒకే ఒక మార్గం ఏమిటంటే.. కఠినమైన చట్ట అమలు, ప్రజల వత్తిడి.. లేకపోతే ఈ మాఫియా రాక్షసం ప్రతి ప్రభుత్వాన్ని మత్తులో ముంచుతూనే ఉంటుంది. దీనిపై పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..






# అంబరాన్ని అంటిన మహిళా ఉద్యోగినుల బతుకమ్మ పండుగ సంబరాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (భారత శక్తి): తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ పర్యవేక్షణలో బుధవారం బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ శాఖలకు చెందిన వందలాది మంది మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

**ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశిష్ట అతిథులుగా రాష్ట్ర స్థాయి ప్రముఖులు విచ్చేసి వేడుకకు మరింత శోభను తీసుకొచ్చారు.విశిష్ట అతిథులు: మారమ్ జగదీశ్వర్ (అధ్యక్షులు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్), డా. ఎస్. ఎం.హుస్సైనీ (ముజీబ్) (ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్).ముఖ్య అతిథులు: శ్రీమతి నిర్మల జగగ రెడ్డి (ఛైర్‌పర్సన్, టీజీఐఐసీ), శ్రీమతి కల్వ సుజాత గుప్తా (ఛైర్‌పర్సన్, టీజీ ఆర్యవైశ్య కార్పొరేషన్), శ్రీమతి శిల్పావల్లి, ఐపీఎస్ (డీసీపీ, సెంట్రల్ జోన్), శ్రీమతి విజయ రెడ్డి (కార్పొరేటర్, ఖైరతాబాద్) ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**బతుకమ్మపై ప్రముఖుల ప్రసంగాల**



**సారాంశం**

వేడుకల్లో ప్రసంగించిన ఏడుగురు ప్రముఖులు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, ఉద్యోగుల సంక్షేమాన్ని, మహిళా సాధికారతను స్పృశించారు. విక్రమ్ కుమార్ (అధ్యక్షులు, హైదరాబాద్ జిల్లా): వేదికపై ఉన్న అతిథులకు, మహిళా ఉద్యోగులకు స్వాగతం పలికారు. వేడుక విజయవంతం కావడానికి కృషి చేసిన కార్యవర్గాన్ని అభినందించారు. మహిళా ఉద్యోగులకు 3 గంటలకే కార్యాలయం నుండి బయలుదేరడానికి అనుమతి ఇచ్చిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మారమ్ జగదీశ్వర్ (అధ్యక్షులు, సెంట్రల్ యూనియన్): బతుకమ్మ పండుగ ఐక్యతకు ప్రతీకగా నిలిచినట్లుగానే, ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల సంక్షేమానికి సెంట్రల్ యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

డా. ఎస్.ఎం.హుస్సైనీ (ముజీబ్) (ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ యూనియన్): సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగులకు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చి, పని ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడం ఉద్యోగులందరి బాధ్యత అని పేర్కొన్నారు.శ్రీమతి నిర్మల జగగ రెడ్డి, శ్రీమతి కల్వ సుజాత గుప్తా (ఛైర్‌పర్సన్‌లు): తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సాధికారత చర్యలను వివరించారు. బతుకమ్మ పండుగ మహిళల శక్తిని, సహజత్వాన్ని చాటుతుందని ఉద్ఘాటించారు.

శ్రీమతి శిల్పావల్లి, ఐపీఎస్ (డీసీపీ, సెంట్రల్ జోన్): మహిళా ఉద్యోగుల భద్రత, చట్టాలపై అవగాహన గురించి మాట్లాడారు. ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఉండాలని, భద్రత విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

శ్రీమతి విజయ రెడ్డి (కార్పొరేటర్, ఖైరతాబాద్): ఉద్యోగస్తులు తమ వృత్తిపరమైన జీవితంలో స్థానిక సాంస్కృతిక వేడుకల్లో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ పండుగ ద్వారా సామాజిక అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు.

*** ఇతర యూనియన్ నాయకుల భాగస్వామ్యం**

ఈ వేడుకల్లో టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేష్, ట్రెజరర్ ఎం. సత్యనారాయణ, సిటీ యూనియన్ అధ్యక్షులు కె. శ్రీకాంత్, కార్యదర్శి హరి కృష్ణ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీమతి గీత పాల్గొన్నారు.

అలాగే, కార్యవర్గ సభ్యులు ఖాలెద్ అహ్మద్, వైదిక్ శేస్త్ర, ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్, సెంట్రల్ యూనియన్ కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఉమ, శ్రీమతి శైలజ, శ్రీమతి గీత, సుజాత, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మరియు కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.